



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు






తెలుగు వారికి ప్రత్యేకమైన ఉగాది పండుగ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న తెలుగు ప్రజలతో పాటు...దేశ విదేశాల్లో ఉన్న తెలుగు వారందరికీ ఉగాది శుభాకాంక్షలు. మనందరం శోభకృత్ నామ తెలుగు సంవత్సరంలో అడుగు పెడుతున్నాం. శోభను కలిగించేది శోభకృత్. ఈ ఏడాది తెలుగు రాష్ట్రాలకు ప్రగతి శోభ రావాలి. చీకట్లు తొలగిపోయి అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే నవోదయం రావాలి.


ప్రకృతిలో కలిగే మార్పుకు సంకేతంగా ఉగాది జరుపుకుంటాం. అలాగే మన జీవితంలో కూడా కొత్త ఏడాది శుభప్రదమైన మార్పును తేవాలని ఆకాంక్షిద్దాం. ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాల్లో కొత్త ఏడాది పెనుమార్పులు తేబోతుంది అని ఉగాదికి మూడు రోజుల ముందే మనకు అర్థం అయ్యింది. ప్రజలు ఉగాది పంచాంగం ముందే చెప్పేశారు. ఇది రాష్ట్రానికి శుభసూచకం. శుభప్రదమైన ఆ మార్పును స్వాగతిద్దాం. ఈ ఉగాది మీ ఇంటిల్లిపాదికీ శుభాలను కలిగించాలని, మీ కుటుంబ సభ్యులకు ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, అభివృద్ధిని అందించాలని కోరుకుంటూ...తెలుగు ప్రజలందరికీ శోభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు.

మీ

**నారా చంద్రబాబు నాయుడు**



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

అంగన్వాడీ వర్కర్లకు జీతాల పెంపుపై ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం అమలు చేయకపోగా, తమ హక్కుల కోసం గళమెత్తిన వారిపై పోలీసులతో అణచివేత, అరెస్ట్ లకు పాల్పడటం దారుణం. అంగన్వాడీ వర్కర్లు తో ప్రభుత్వం చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# చంద్రన్న చాణక్యం... లోకేష్ పోరాటం



తెలుగుదేశం పార్టీకి ఇటీవల జరిగిన శాసనమండలి ఎన్నికలు నూతన ఉత్తేజాన్ని ఇచ్చాయి. 2024 ఎన్నికలలో ప్రజాభిప్రాయానికి ఈ ఎన్నికలు ప్రామాణికంగా నిలిచాయి. 2019 ఎన్నికలతో పోల్చుకుంటే టిడిపి ఓటుబ్యాంకు దాదాపు 15 శాతం వరకు పెరగటం. అదే

**టిడిపి నయా ఎన్నికల ఫార్ములా**
**ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం**
**పార్టీ శ్రేణుల్లో నూ ఇంతకుముందెన్నడూ లేనంత తెగువ**
**భారీగా పెరిగిన టిడిపి ఓటింగ్ శాతం**
**అన్ని ప్రాంతాలలోనూ అడుగంటుతున్న వైసీపీ**

సమయంలో అధికార పార్టీ ఓటింగ్ శాతం 10 నుంచి 18 శాతం వరకు పడిపోవటం రాజకీయ పరిశీలకులను సైతం ఆశ్చర్య పరుస్తోంది. కేవలం నాలుగేళ్ల కాలంలో అధికార పార్టీ ఓటింగ్ శాతం ఇంత దారుణంగా పడిపోయిన సంఘటనలు ఇంతకు ముందెన్నడూ లేవు.

భారీగా దొంగ ఓట్లు చేర్పించడం, అధికార దుర్వినియోగం, అక్రమాలు, దౌర్జన్యాలు, తారాస్థాయిలో ప్రలోభాలు వంటి చర్యలకు అధికార వైసీపీ పాల్పడింది. అయినప్పటికీ దాని పతనాన్ని అడ్డుకోలేక పోయింది. దాదాపు అన్నివర్గాల ప్రజలలో ప్రబలుతున్న



IVతో

# మీరు రియల్ హీరోలు

**ఎమ్మెల్సీలకు నారా లోకేష్ అభినందన**







- ఎమ్మెల్సీలకు లోకేష్ సత్కారం
- ఈ విజయం లోకేష్ కే అంకితం అన్న శ్రీకాంత్, రాంగోపాల్ రెడ్డి
- 2024 ఎన్నికల్లో లోకేష్ డైరెక్షన్‌లో పనిచేస్తామన్న ఎమ్మెల్సీలు

రాష్ట్రంలో వైసీపీ అక్రమాలకు ఎదురొడ్డి నిలిచి ఎన్నికలలో ఘనవిజయం సాధించిన మీరు రియల్ హీరోలు అంటూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ నూతనంగా గెలుపొందిన ఎమ్మెల్సీలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్సీలుగా ఎన్నికైన డాక్టర్ వేపాడ చిరంజీవి రావు, డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిలు యువగళం పాదయాత్రలో భాగంగా కదిరి నియోజక వర్గంలో నున్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ ముగ్గురు ఎమ్మెల్సీలను ఘనంగా సన్మానించి అభినందించారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనక్కు తగ్గకుండా సైకో పాలనపై మీరు చేసిన పోరాటం స్ఫూర్తి దాయకం అంటూ వారిని కొనియాడారు. ప్రజా సమస్యలపై మండలిలో గళం వినిపించాలని లోకేష్ వారికి సూచించారు. ఈ సందర్భంగా వారు లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో సీటు ఇచ్చి ప్రోత్సహించిన మీకే మా గెలుపును అంకితం చేస్తున్నాం అని శ్రీకాంత్, రాంగోపాల్ రెడ్డిలు లోకేష్ కు చెప్పారు. 2024లో టిడిపి అభ్యర్థుల గెలుపుకోసం "మీ మార్గదర్శనంలో మేమంతా పని చేస్తాం" అని ముగ్గురు ఎమ్మెల్సీలు లోకేష్‌కు హామీ ఇచ్చారు.

## యువగళంకు 3 రోజుల విరామం

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరుపుతున్న యువగళం పాదయాత్రకు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని 3 రోజులపాటు విరామం ప్రకటించారు. ఈ నెల 22,23,24 తేదీలలో పాదయాత్రకు విరామం ఇచ్చారు. ఇప్పటివరకు పాదయాత్రలో 625 కిలోమీటర్ల దూరం నడిచిన లోకేష్ మంగళవారం నాటికి 49 రోజులు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రకు విరామం ప్రకటించినప్పటికీ 22,23,24 తేదీలలో పుట్టపర్తి నియోజకవర్గం గొనుకువారిపల్లి విడిది కేంద్రంలోనే లోకేష్ బస చేయనున్నారు. 50 వరోజు పాదయాత్ర తిరిగి 25వ తేదీన పుట్టపర్తి నియోజకవర్గం గొనుకువారి పల్లి నుంచి ప్రారంభం కానున్నది.

చైతన్యరథం పాఠకులు అందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు. ఉగాది సందర్భంగా 22-3-23న మా కార్యాలయానికి సెలవు. 23-3-23 వతేదీ పత్రిక వెలువడదు. పునర్దర్శనం 24-3-23

# వైసిపిని కలవరపరుస్తున్న అంతరాత్మప్రబోధం

- టిడిపి అభ్యర్థికి పెరిగిన భరోసా
- అనూరాధ ఎంపికతో వైసీపీ
- దూకుడుకు చెక్ పెట్టిన చంద్రబాబు
- బలమున్నా వైసీపీకి తప్పని క్యాంపు రాజకీయాలు
- విప్ పట్ల సీరియస్‌గాలేని అధికార పార్టీ సభ్యులు



శాసనమండలి ఎమ్మెల్యే కోటా ఎన్నికలు అధికార పార్టీకి శరాఘాతం ఇచ్చే సూచనలు కన్పిస్తున్నాయి. అధికార పార్టీ సభ్యుల్లో పలువురు సభ్యులు అంతరాత్మ ప్రబోదానుసారం ఓటు వేయాలని నిర్ణయించుకున్నట్లు ఆ పార్టీ లో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. అదే జరిగితే వైసీపీ తరపున బరిలో నిలిచిన ఏడుగురిలో ఒకరు ఓటమి పాలుకాక తప్పదు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అదును చూసి అధికారపార్టీని ఆత్మరక్షణలో పడేశారు. టిడిపి తరపున గెలుపొందిన 23 మందిలో నలుగురు అధికార పార్టీ పంచన చేరిపోయినప్పటికి, కేవలం 19 మంది సభ్యుల బలంతో ఎమ్మెల్సీ అభ్యర్థిని బరిలోకి దింపటం వ్యూహాత్మకమే. అందులోనూ బిసి వర్గానికి

IVతో

## "ఉగాది" శుభాకాంక్షలు

మన సంస్కృతి, సంప్రదాయ పండగ ఉగాది సందర్భంగా శుభాకాంక్షలు. శోభకృత్ నామ సంవత్సరం అందరికీ శుభాలు కలగజేయాలి. తెలుగు లోగిళ్లు కొత్త శోభ సంతరించుకోవాలి. కొత్త ఆశయాలు నెరవేరి సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో నవ్యోత్సాహంతో ఉగాది జరుపుకోవాలి.

**- నారా లోకేష్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి**

---

రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలందరితోపాటు దేశవిదేశాల్లోని తెలుగువారందరికీ "ఉగాది" పర్వదిన శుభాకాంక్షలు.ఈ తెలుగు సంవత్సరాది ప్రతి తెలుగువాడికీ నిత్య 'శోభకృతం' కావాలి. శ్రీ శుభకృత్ శుభాలను మననం చేసుకోండి. ఎదురైన అశుభాలను మరిచిపోండి. రాబోయే శ్రీ శోభకృత్ స్ఫూర్తిని గుండెల్లో నింపుకోండి. ప్రతిఒక్కరికీ శ్రీ శోభకృత్ నిత్య శోభాయమానం కావాలి , గత విజయాల స్ఫూర్తితో, భావి విజయ పరంపర వైపు దూసుకెళ్లాలి. "సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్లన్న" పూజ్యుల ప్రబోధమే మనందరి బాట.

**- నందమూరి బాలకృష్ణ**

---

తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక ఉగాది. మన తెలుగు వారికి ఉగాదితోనే సంవత్సరం ప్రారంభమవుతుంది. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది. గడిచిన కాలాన్ని వదిలి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదాం. సైకో పాలన ముగింపుకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. వచ్చే ఉగాది నాటికి రాష్ట్రంలో సైకో పాలన అంతమయ్యి ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుంది. ఈ ఉగాది మీకు ఉప్పొంగే ఉత్సాహాలను చిగురించే సంతోషాలను అందించాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలదంరికీ శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.

**- కింజరాపు అచ్చెన్నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు**

---

ఉగాది పర్వదినమును పురస్కరించుకొని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ శోభకృత్ నామ సంవత్సరంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు నామాది నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని అభిలాషించారు. ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో ఉగాది పండగను జరుపుకోవాలని. ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆకాంక్షించారు.

---

రాష్ట్ర ప్రజలందరికీ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్ "ఉగాది శుభాకాంక్షలు" తెలియజేశారు. ఈ ఉగాది పర్వదినం ప్రతి తెలుగువాడికి సుఖసంతోషాలనివ్వాలని, దేశవిదేశాల్లోని తెలుగువారంతా ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## గుదిబండలా మారిన జగన్ పరిపాలన



ప్రజల్ని దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందని, నిత్యం ప్రజలపై అనేక భారాలు మోపుతూ పేదలను పీక్కుతింటున్నారని విజయవాడ 64వ డివిజన్ టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు 13వ రోజు స్థానిక 64వ డివిజన్ కండ్రిక కాలనీలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు.

# అర్చకులకు లోకేష్ ఉగాది కానుక

- ఉగాదికి అర్చకులకు కానుకలు
- నేడు 29 మందికి పట్టు వస్త్రాలు, పంచంగాలు అందజేత
- పర్వదినాల్లో మత పెద్దలను గౌరవిస్తున్న లోకేష్
- ఇమామ్‌లు, మౌజమ్‌లు, పాస్టర్లకూ నూతన వస్త్రాల బహుకరణ
- మూడేళ్లలో 650 మందికి పైగా అర్చకులను గౌరవించిన లోకేష్



మంగళగిరి : పేదలకు సేవా చేయాలన్న లక్ష్యం ఉండాలే గాని, అధికారమున్నా...లేకున్నా...ఒక్కటేనని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ నిరూపించారు. ఇప్పటికే పేదలకు ఉచిత వైద్యం, ఉపాధి కల్పన, తాగునీటి సౌకర్యం అందించడంతో పాటు ఆయా కుటుంబాలకు బీమా ధీమా కల్పిస్తూ, వారి జీవితాలకు భద్రత, భరోసానిస్తున్నారు. ఇక పర్వదినాల్లోనూ ఆయా వర్గాల ప్రజల మేలు కాక్షించే ప్రతినిధులకు కానుకలిస్తూ వారిలో సంతోషాన్ని రెట్టింపుచేస్తున్నారు. రెండెళ్ల నుంచి రంజాన్, క్రిస్మస్, ఉగాది పర్వదినాల్లో మౌజామ్‌లకు, ఇమామ్‌లకు, పాస్టర్లకు, అర్చకులకు నూతన వస్త్రాలు ఇవ్వడం నారా లోకేష్ ఆనావాయితీగా వస్తోంది. తాజాగా బుధవారం ఉగాది సందర్భంగా మంగళగిరి నియోజకవర్గంలోని ఎర్రబాలెం గ్రామానికి చెందిన 29 మంది అర్చకులకు ఉగాది కానుకగా నూతన పట్టు వస్త్రాలు, పంచాంగ పుస్తకాలను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అందజేశారు. యువగళం పాదయాత్రలో లోకేష్ ఉండడంతో, ఎర్రబాలెం టీడీపీ సీనియర్ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, ఇతర నేతలు కలిసి 29 మంది అర్చకులకు నూతన పట్టు వస్త్రాలను, పంచాంగ పుస్తకాలను లోకేష్ తరఫున అందజేశారు. ఉగాది సందర్భంగా తమ గ్రామానికి చెందిన 29 అర్చకులకు నూతన వస్త్రాలు, పంచాంగ పుస్తకాలు లోకేష్ అందజేయడం ఆనందంగా ఉందని ఎర్రబాలెం టీడీపీ నేతలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో కులాలు, మతాలకతీతంగా తన సొంత నిధులతో నారా లోకేష్ సంక్షేమ పథకాలు అందజేయడం ఆనందకర విషయమన్నారు. ప్రతిపక్షంలో ఉన్న కూడా సేవా కార్యక్రమాలు సాగిస్తున్న తమ నేతకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు పాటు టీడీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయ సత్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు నీల అంకారావు, నాయకులు ఎలమంచిలి పద్మజ, మేరుగా మేరీ, కర్ణాటక సత్యనారాయణ, చింతా జగన్, ఫిరోజ్ ఖాన్, కానుకొలను సుబ్బారావు గడదాసు రంగారావు ఆకుల శ్రీనివాసరావు ఉన్నారు.

**రెండేళ్లలో 650 మందికి ఉగాది కానుకగా నూతన పట్టు వస్త్రాల బహుకరణ**

అన్ని మతాల పర్వదినాల్లోనూ ఆయా మత పెద్దలను టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ గౌరవిస్తూ వస్తున్నారు. ఇలా రెండేళ్ల నుంచి తనకు తోచిన రీతిలో కానుకలిస్తూ, సర్వమత సామరస్యానికి, సౌభ్రాతృత్వానికి కృషి చేస్తున్నారు. సమాజంలో ఆధ్యాత్మిక చింతన పెంచడంలో మత పెద్దల కృషి మరువలేనిది. ఆధ్యాత్మిక బోధనే కాకుండా తోటి వారి పట్ల సోదరభావంతో మెలిగేలా, సమాజంలో శాంతి సామరస్యాలు పెంచేలా తమ వంతు పాత్ర పోషిస్తున్న మత పెద్దలు ఎప్పుడూ పూజ్యనీయులే. అందుకే ఆయా మత పర్వదినాల్లో మత పెద్దలను గౌరవించాలని లోకేష్ నిర్ణయించారు. దీనిలో భాగంగా రంజాన్ సందర్భంగా మౌజమ్‌లు, ఇమామ్‌లను, క్రిస్మస్ రోజున పాస్టర్లను, ఉగాది పర్వదినాన అర్చకులను గౌరవిస్తూ వస్తున్నారు. ఇలా రెండేళ్ల కాలంలో 650 మంది అర్చకులకు నూతన వస్త్రాలు, పంచాంగాలిచ్చి గౌరవించారు. తాజాగా ఎర్రబాలెం గ్రామానికి చెందిన 29 అర్చకులకు నూతన వస్త్రాలను, పంచాంగాలను అందజేశారు. మత పెద్దల గౌరవాన్ని మరింత ఇనుమడింపజేసేలా నారా లోకేష్ చేస్తున్న కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సేవా కార్యక్రమాలు చేసేవారికి లోకేష్ కార్యక్రమాలు మరింత స్ఫూర్తినిస్తున్నాయని పలువురు కొనియాడుతున్నారు.

## అంగన్వాడి టీచర్ల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నా: భీమనేని వందనాదేవి




అంగన్వాడి టీచర్లు వాళ్ల సమస్యలు పరిష్కారం కోసం ఈ ప్రభుత్వాన్ని అడగటం తప్ప అధికారంలోకి వచ్చాక అంగన్వాడీ వ్యవస్థనే నిర్వీర్యం చేసినటువంటి పరిస్థితి జగన్ రెడ్డిది.తెలంగాణతో పాటు జీతాలు పెంచుతామని అలాగే ప్రతి నెల ఒకటో తేదీ జీతాలు ఇస్తామని ఇంకా అనేక రకాల వాగ్దానాలు చేసినటువంటి జగన్మోహన్ రెడ్డి ఇవాళ అంగన్వాడీ లని గొంతెత్తి మాట్లాడినవ్వకుండా అరెస్టుల పేరుతో వాళ్ళని అనగదొక్కాలని చూడటం దుర్మార్గమని రాష్ట్ర పార్టీ కార్యనిర్వ కార్యదర్శి, అంగన్వాడి యూనియన్ మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు భీమనేని వందనాదేవి అన్నారు. తెలుగుదేశం పార్టీలో ఇచ్చినటువంటి అన్ని రకాల బెనిఫిట్స్ ని రద్దుచేసి ఒకటి రెండుకే పరిమితం చేసినటువంటి ఘనత జగన్మోహన్‌రెడ్డి ది. తెలుగుదేశం పార్టీ 2014లో అధికారంలోకి వచ్చాక అప్పటికి 4200 మాత్రమే. అంగన్వాడీల జీతం ఉండేది. వెంటనే 7 100 కి పెంచడం జరిగింది. 2016లో 10500 రెండోసారి అంగన్వాడీ జీతాలు పెంచడం జరిగింది. వాళ్ళకి టీ ఏ .డి ఏ లు అలాగే యూనిఫాము .రిటైర్మెంట్ బెనిఫిట్ లు టీచర్ కి 50,000 ఆయమ్మకు 20,000 ఇవ్వటం జరిగింది అంగన్వాడి భవనాలు కట్టించడం . వీడో పెన్షన్లు ఇచ్చారు. బాలింతలకు పసిపిల్లలకు గర్భిణీ స్త్రీలకు రాగి పిండి, సజ్జ పిండి, ఖర్జూరాలు, పప్పు చెక్క అటుకులు .బెల్లం .కిస్మిస్లు, పాలు .గుడ్లులాంటి మంచి పౌష్టికాహారం అందజేశారు. గవర్నమెంట్ నుంచి వచ్చే ప్రతి పథకాన్ని అంగన్వాడీలకు వర్తించేలా చంద్రబాబు నాయుడు గారు చర్యలు తీసుకున్నారు. అంగన్వాడీ వ్యవస్థని మెరుగులు దిద్దినటువంటి ఘనత తెలుగుదేశం పార్టీది. ఇవాళ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.టీఏ.డీఏలు రద్దు రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేవు నెల నెల జీతాలు లేవు పౌష్టికాహారం లేదు యూనిఫామ్స్ లేవు. గవర్నమెంట్ నుంచి వచ్చే ప్రతి పథకాన్ని అంగన్వాడి ఆయమ్మలకు టీచర్లకు లేకుండా తొలగించారు పూర్తిగా అంగనవాడి వ్యవస్థని నిర్వీర్యం చేసినటువంటి ఘనత జగన్మోహన్‌రెడ్డిదన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మామిడి మేరీ గ్రేస్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గొర్రెపాటి సుశీల, రాజేశ్వరి, విజయ .అండాళ్లు, తదితరులు పాల్గొన్నారు

# కదిరి నియోజకవర్గంలో దుమ్మురేపిన యువగళం

**49వరోజు పాదయాత్రలో వెల్లువెత్తున జనప్రవాహం**
**పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రవేశించిన లోకేష్ పాదయాత్ర**
**హిందూపురం నుంచి 2వేలమంది యువకుల సంఘీభావం**
**అంగన్ వాడీలకు మద్దతుగా నల్లబ్యాడ్జితో యువనేత నిరసన**
**యువనేతను కలసిన పట్టభద్రుల ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే గంటా**





అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కదిరి అసెంబ్లీ నియోజకవర్గంలో నాలుగు రోజుల పాటు దుమ్మురేపింది. పాదయాత్రలో అడుగడుగునా జనం వెల్లువలా తరలివచ్చి యువనేతకు సంఘీభావం తెలిపారు. 49వ రోజున (మంగళవారం) యువగళం పాదయాత్ర కదిరి అసెంబ్లీ నియోజకవర్గంలో పూర్తయి పుట్టపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. కదిరి ఆర్డీఓ కార్యాలయం వద్ద విడిది కేంద్రం నుంచి 49వరోజు పాదయాత్ర ప్రారంభానికి ముందుకు సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంలో యువతీయువకులు, అభిమానులు పోటీపడ్డారు. దాదాపు వెయ్యిమంది యువనేతతో ఫోటోలు దిగారు. ఏ ఒక్కరినీ నిరుత్సాహ పర్చకుండా అందరినీ ఆప్యాయంగ పలకరిస్తూ సెల్ఫీలు దిగడంతో అభిమానులు ఆనందం వ్యక్తంచేశారు. న్యాయమైన డిమాండ్ల కోసం ఆందోళన చేస్తున్న అంగన్?వాడీ వర్కర్లపై జగన్ సర్కారు దాష్టీకానికి నిరసనగా నల్ల బ్యాడ్జీ ధరించి యువనేత లోకేష్ పాదయాత్ర చేపట్టారు. లోకేష్‌తో పాటు పాదయాత్ర నాయకులు, కార్యకర్తలు కూడా నల్లబ్యాడ్జీలు ధరించారు. జీతాల పెంపుపై హామీలు అమలు చేయాలని కోరితే



నియోజకవర్గంలో ప్రవేశించిన యువనేతకు పుట్టపర్తి ఇన్ చార్జి పల్లె రఘునాథ్ రెడ్డి, పార్టీ అభిమానులు, కార్యకర్తలు యువనేతకు ఘన స్వాగతం పలికారు. బాణాసంచా మోతలు, డప్పు శబ్దాలతో హోరెత్తిస్తూ యువనేతపై పూలవర్షం కురిపించారు. అనంతరం గొనుకువారిపల్లి క్రాస్ వద్ద పాదయాత్ర విడిది కేంద్రానికి చేరింది. మంగళవారం నాటి పాదయాత్రలో యువనేత పాదయాత్రకు హిందూపురం నుండి సుమారు 2వేల మంది కార్యకర్తలు వచ్చి సంఘీభావం తెలిపారు. వీరందరికీ గొనుకువారిపల్లి విడిది కేంద్రం వద్ద యువనేత ప్రత్యేకంగా సెల్ఫీలు ఇచ్చారు.

**యువనేత పాదయాత్రలో వెల్లువెత్తిన విన్నపాలు:**
**ప్రైవేటు టీచర్లు, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించండి**
**- బూరుగ శ్రీనివాసరావు, కదిరి**

'రాష్ట్రంలో ఏ ప్రైవేటు విద్యాసంస్థ కూడా మా అర్హతలకు అనుగుణంగా జీతాలు చెల్లించడం లేదు. చాలీచాలని జీతాలతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారు. మాకు మెరుగైన జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోండి. మాకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు వంటి సౌకర్యాలు కల్పించడం లేదు. కరోనా సమయంలోనూ మాకు జీతాలు రాక, ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను పోషించుకోలేక వందల సంఖ్యలో ప్రైవేటు ఉపాధ్యాయులు ఆత్మహత్య చేసుకున్నారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకోలేక నిస్సహాయ స్థితిలో ఉన్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలి. మాకొక కార్పొరేషన్ ఏర్పాటు చేసి మాకు ఆర్థిక తోడ్పాటును అందించాలి.

**పరదాలు కట్టుకొని ఉంటున్నాం... ఇళ్లస్థలాలు ఇవ్వలేదు!**
**-మిట్టపల్లి మైనారిటీలు హసీదా, హిమాంబీ, రజియా, బీబీ**

మాకు ఇప్పటికీ సొంత నివాస స్థలాలు లేవు. మిట్టపల్లిలో అద్దెకు ఉంటున్నాం. ఆర్థిక ఇబ్బందులతో అద్దెలు రెండు నెలలుగా చెల్లించలేకపోతున్నాం. దీంతో ఇంటి





అంగన్ వాడీలను అరెస్టు చేయడం దారుణం. హక్కుల కోసం గళమెత్తి అంగన్వాడీలపై పోలీసులతో అణచివేత అప్రజాస్వామికం. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేరవేర్చాలని లోకేష్ డిమాండ్ చేశారు. యువనేతకు సంఘీభావంగా మంగళవారం నాటి పాదయాత్రలో సీనియర్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొని కొంతదూరం నడిచారు. పాదయాత్ర సందర్భంగా ముత్యాలమ్మ చెరువులో నిలచిపోయిన టిడ్కో గృహాలను పరిశీలించిన యువనేత లబ్దిదారులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. కే.బ్రాహ్మణపల్లి వద్ద గజమాలతో యువనేతకు స్థానికులు స్వాగతం పలికారు. సుబ్బరాయుని పల్లి వద్ద గజమాలతో యువనేతకు ఎదురేగి స్థానికులు ఘనస్వాగతం పలికారు. ముత్యాలమ్మ చెరువు వద్ద భోజన విరామం అనంతరం పాదయాత్ర ప్రారంభించారు. పులగంపల్లి గ్రామం వద్ద పుట్టపర్తి నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశించింది. సాయంత్రం పులగంపల్లి వద్ద పుట్టపర్తి

**యువనేతను కలిసిన ఎమ్మెల్సీ పోరాట యోధులు**

ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంచలనాత్మక విజయాలు సాధించిన పట్టభద్రుల ఎమ్మెల్సీలు రాం గోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవిలు కదిరిలో యువనేత లోకేష్ ను కలిశారు. ఈ సందర్భంగా ముగ్గురినీ లోకేష్ శాలువా కప్పి సత్కరించారు. వైసిపి అక్రమాలకు ఎదురొడ్డి పోరాడిన మీరు రియల్ హీరోలని యువనేత



ప్రశంసించారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనక్కి తగ్గకుండా సైకో పాలన పై మీరు చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజా సమస్యలపై మండలిలో ప్రజాగళాన్ని గట్టిగా వినిపించాలని కోరారు. తమపై నమ్మకంతో సీటు ఇచ్చిన మీకు మా గెలుపును అంకితం చేస్తున్నామని శ్రీకాంత్, రాం గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో పార్టీ విజయంకోసం మీ మార్గనిర్దేశకత్వంలో పనిచేస్తామని అన్నారు.

యజమానులు మమ్మల్ని ఇల్లు ఖాళీ చేయించారు. గ్రామం మొత్తం ఇదే సమస్య. ఇప్పుడు 70 కుటుంబాల వాళ్లం పరదాలు కట్టుకుని రోడ్డు పక్కన ఉంటున్నాం. విషపురుగుల మధ్య బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతున్నాం. ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళనగా ఉంది. ఇళ్ల పట్టాలు ఇవ్వాలని అడుగుతుంటే ఎవరూ పట్టించుకోవడం లేదు. మా బాధలను అర్థం చేసుకుని మాకు ఇళ్ల స్థలాలు ఇప్పించండి.

**కొంతమందికే ఇళ్లస్థలాలు ఇచ్చారు**
**- సుధాకర్, మిట్టపల్లి గ్రామం**

మా గ్రామంలో కొంత మందికే ఇళ్ల స్థలాలు ఇచ్చారు. మిగిలిన వారికి రెండో విడతలో ఇస్తామని చెప్పారు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇళ్ల స్థలాలు తీసుకున్న వారికి ఇల్లు కట్టించడం లేదు. నాకు ఇళ్లస్థలం లేక ఇబ్బందులు పడుతున్నాం. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఇళ్ల స్థలం ఇచ్చి, ఇల్లు కట్టించాలని కోరుకుంటున్నా.

IIIతా





# కదిరి నియోజకవర్గంలో దుమ్మురేపిన యువగళం





(II తరువాయి)

**వైసీపీ వారికే పెన్షన్లు ఇస్తున్నారు**

**-నాగమ్మ, మిట్టపల్లి గ్రామం**

మా గ్రామంలో వలంటీర్లంతా వైసీపీ కార్యకర్తలే. వాళ్ల పార్టీ వాళ్లకే పెన్షన్లు ఇస్తున్నారు. అర్హత ఉన్నప్పటికీ వేరే ఎవరికీ ఇవ్వడం లేదు. నా వయస్సు 65సంవత్సరాలు. పనులకు వెళ్లలేకపోతున్నాను. పెన్షన్ కు దరఖాస్తు



చేసుకున్నా నాకు పెన్షన్ రావడం లేదు. వలంటీర్ ను అడిగితే ప్రభుత్వం దగ్గర నిధులు లేవు. నీకు పెన్షన్ వస్తుందో. లేదో నాకు తెలియదు అని చెబుతున్నాడు. టీడీపీ అధికారంలోకి వచ్చాక నాకు పెన్షన్ ఇప్పించాలని కోరుతున్నా. నాలాంటి వాళ్లు మా ఊరిలో చాలా మంది ఉన్నారు.

**అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోండి సార్!**

**-సుజాత, నాగేశ్వరమ్మ, మిట్టపల్లి గ్రామం, ఓ.డీ.చెరువు మండలం**

మేం అగ్రిగోల్డ్ లో రూ.50వేలు కట్టాము. అగ్రిగోల్డు కంపెనీని నిలిపేయడంతో మా డిపాజిట్లు మాకు నేటికీ రాలేదు. 2019 ఎన్నికల సమయంలో అగ్రిగోల్డు బాధితులందరికీ న్యాయం చేస్తానని జగన్ రెడ్డి హామీ ఇచ్చాడు. కేవలం రూ.10వేలు కట్టిన వారి డబ్బులు మాత్రమే ఇప్పించారు. మిగిలిన వారికి డబ్బులు ఇప్పించలేదు. మా డాక్యుమెంట్లు. బాండ్లు. రిసిప్టులు మొత్తం పోలీసులు తీసుకున్నారు. మా దగ్గర డబ్బులు కట్టించుకున్న ఏజెంట్ చనిపోయాడు. మీరు అధికారంలోకి వచ్చాక మాలాంటి వారందరికీ న్యాయం చేయాలని కోరుతున్నాం.

**కోనేరు అభివృద్ధికి చర్యలు తీసుకోండి**

**-బి.శ్రీనివాసులు, కదిరి**

శ్రీమద్ ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం దక్షిణభారత దేశంలోనే అత్యంత ప్రఖ్యాతగాంచిన దేవాలయం. దేశవ్యాప్తంగా భక్తులు ఈ దేవస్థానానికి వస్తారు. 2021లో వచ్చిన భారీ వర్షాలకు కోనేరు పూర్తిగా పాడైపోయింది. దీనిని అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. స్వామివారి బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కోనేరు అభివృద్ధికోసం చర్యలు చేపట్టండి. అధికారులతో చర్చించి కోనేరును పటిష్టపరిచాలని కోరుతున్నాం.

**టిడ్కో గృహాలను పరిశీలించిన యువనేత లోకేష్**

కదిరి శివారు ముత్యాలమ్మ చెరువువద్ద టిడిపి హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను యువనేత లోకేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ గోడు విన్నిస్తూ టిడిపి హయాంలో 90 శాతం పూర్తయిన ఇళ్లను వైసిపి ప్రభుత్వం గత నాలుగేళ్లుగా పూర్తి చెయ్యలేదు. కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదు. లబ్ధిదారుల ఎంపిక లోనూ అన్యాయం చేశారు. టిడిపి హయాంలో ఉన్న లబ్ధిదారులను తొలగించి వైసిపి నాయకులు. కార్యకర్తలకు ఇళ్లు కేటాయిస్తున్నారు. మేము కట్టిన డిడి డబ్బులు కూడా వెనక్కి ఇవ్వకుండా ప్రభుత్వం వేధిస్తోందని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు. యువనేత లోకేష్ మాట్లాడుతూ గెలిచిన వెంటనే



ఉచితంగా టిడ్కో ఇళ్లు ఇస్తామని జగన్ హామీ ఇచ్చి మోసం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం పూర్తయిన ఇళ్లను పూర్తి చేసి లబ్ధి దారులకు ఇవ్వకుండా అనేక నిబంధనలు పెట్టి పేదవారిని వైసిపి ప్రభుత్వం వేధిస్తోంది. పట్టణ పేదవాడి సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో టిడిపి ప్రభుత్వం టిడ్కో నేతృత్వంలో జీప్లస్ త్రీ తరహాలో మూడు రకాలు ఇళ్లు నిర్మించింది. ( 300,365, 430 చదరపు అడుగులు) పూర్తిగా షేర్‌వార్న్ -టెక్నాలజీని ఉపయోగించి ఇళ్లను నిర్మించాం. 300 చదరపు అడుగుల ఇంటికి రూ.500లు లబ్ధిదారులు వాటా కాగా, ఇది పూర్తిగా ఉచితం. (సింగిల్ బెడ్ రూమ్). 365చదరపు అడుగుల నివాసానికి లబ్ధిదారుని వాటా రూ.50వేలు (సింగిల్ బెడ్ రూమ్), 430 చదరపు అడుగుల (డబుల్ బెడర్ రూమ్) ఇళ్లకు లబ్ధిదారుని వాటా రూ.లక్ష ఉండగా, మిగిలినది బ్యాంకు లోన్ గత ప్రభుత్వమే మంజూరు చేయించింది. కదిరిలో సుమారుగా రూ. 205 కోట్ల రూపాయలతో గట్లు వద్ద



1104 టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టాం. 90 శాతం పనులు పూర్తి చేశాం. మిగిలిన 10 శాతం పనులు, మౌలిక సదుపాయాలు వైసిపి ప్రభుత్వం గత నాలుగేళ్లుగా కల్పించకుండా ప్రజల్ని వేధించింది. సుమారు 1800 మంది గతంలో డబ్బు చెల్లించగా, 1104 మందిని ఎంపిక చేసి మిగిలిన వారికి డబ్బు ఇంకా వాపసు ఇవ్వలేదు.. ఇళ్ళు నాలుగేళ్లుగా పైగా అసంపూర్తి గానే ఉన్నాయి. నిజమైన లబ్ధిదారులను తప్పించి వైసిపి నేతలు ఇళ్లు



కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న పనులు వెంటనే పూర్తి చెయ్యాలి. నిజమైన లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించాలి. టిడ్కో ఇళ్లు ఇవ్వకపోగా సెంటు స్థలం పేరుతో వేల కోట్ల ప్రజా ధనాన్ని వైసిపి నాయకులు దోచుకున్నారు. తక్షణమే మిగిలిన పనులు పూర్తి చేసి పేదల సొంత ఇంటి కల నెరవేర్చాలి. ఉచితంగా ఇళ్లు కేటాయిస్తామని జగన్ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి. డబ్బులు కట్టాలి అంటూ పేదల్ని వైసిపి ప్రభుత్వం వేధించడం దారుణమని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తామని యువనేత పేర్కొన్నారు.

**యువనేతను కలిసి సమస్యలు విన్నవించిన సుందరయ్యనగర్ వాసులు**

కదిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గతంలో కురిన భారీ వర్షాల వల్ల రైతులు విపరీతంగా నష్టపోయాం. ఇన్ పుట్ సబ్సిడీ అందలేదు. ఎన్.పీ.కుంట మండలంలో సోలార్ ప్లాంటు వల్ల కొంతమంది రైతులకు మాత్రమే నష్టపరిహారం అంతంతమాత్రంగా అందింది. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలన్ని పరిష్కరించండి. కదిరి నియోజకవర్గంలో డిగ్రీ పీజీ వరకు చదువుకున్న యువకులు నిరుద్యోగులుగా మిగిలిపోయారు. ఉద్యోగావకాశాలు ఏమీ లేవు. ప్రభుత్వం కనీసం నిరుద్యోగ భృతి కూడా అందించడం లేదు. బెంగళూరు. హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన నగరాల్లో చాలీచాలని జీతాలతో వారు జీవనం కొనసాగిస్తున్నారు. గ్రామాలకు తారు రోడ్డు కోసం కంకర వేసి దాదాపు మూడు సంవత్సరాలు అయ్యింది..నేటికీ రోడ్డు వేయలేదు. హంద్రీనీవా ద్వారా ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. నేటికీ చర్యలు తీసుకోలేదు. మీరు అధికారంలోకి వచ్చాక హంద్రీనీవా పూర్తిచేసి మాకు తాగు, సాగు నీరు అందించాలని సుందరయ్యనగర్ వాసులు విజ్ఞప్తి చేశారు.







# పీఏసీలో ఖాళీలు భర్తీ చేయండి



- పయ్యావుల కేశవ్ లేఖ

పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో ఖాళీలను భర్తీ చేయాలని కమిటీ చైర్మన్ పయ్యావుల కేశవ్ స్పీకర్ రాసిన లేఖలో కోరారు. పీఏసీలో మొత్తం 12 మంది సభ్యులు ఉంటారని, అందులో శాసనసభ నుంచి 9మంది, శాసనమండలి నుంచి ముగ్గురు సభ్యులనీ, అయితే ప్రస్తుతం ఏడు ఖాళీలు ఉన్నాయని, అందులో అసెంబ్లీ నుంచి ఐదు, కౌన్సిల్ నుంచి రెండు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఖాళీలు నువ్వ ఉండడం తో కమిటీ పూర్తి స్థాయిలో పని చేయలేకపోతున్నదని ఆయన వివరించారు. సభ్యులు లేనందున కమిటీ కమిటీ పని తీరు కూడా దెబ్బతిన్నదని ఆయన పేర్కొన్నారు. ఖాళీల భర్తీకి తక్షణమే చర్యలు తీసుకొని, కమిటీ సమర్థంగా పని చేయడానికి తోడ్పడాలని ఆయన కోరారు.

## రాష్ట్రంలో షెల్ కంపెనీలకు ఆద్యుడు జగన్

- ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



28 ఏళ్ల క్రితమే రాష్ట్రంలో షెల్ కంపెనీలు క్విడ్, ప్రో చేసిన వ్యక్తి జగన్ అని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ట్వీట్ చేశారు. నేడు నా బురదను వేరే వారికి అంటించడానికి చేస్తున్న ప్రయత్నాలను రాష్ట్రంలో ఏ ఒక్కరు నమ్మరని నరేంద్ర కుమార్ అన్నారు. జగన్ చేసిన స్కాం లు అప్పట్లో యావత్ భారత జాతిని విస్మయానికి గురి చేశాయని ఆయన అన్నారు. కిల్ డెవలప్‌మెంట్ మాత్రమే తెలిసిన జగన్ స్కిల్ డెవలప్‌మెంట్‌ని స్కామ్ గా ప్రచారం చేయడం దురదృష్టకరమని ఆయన ఆ ట్వీట్లో పేర్కొన్నారు.



తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని కొల్లిపర వచ్చిన సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌చే కేక్ కట్ చేసి వేడుక జరుపుకున్న పార్టీ నేతలు

# అసెంబ్లీలో ఘటనపై సాక్షి పత్రిక అసత్య ప్రచారం

- జగన్‌కి రాజకీయాల్లో నైతిక విలువలు లేవు



డోలా బాల వీరాంజనేయస్వామి

అసెంబ్లీలో జరిగిన ఘటనపై సాక్షి పత్రిక అసత్య ప్రచారం చేయడం సిగ్గుచేటని టీడీపీ ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి మండి పడ్డారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ నిన్న అసెంబ్లీలో జరిగిన ఘటనలో టీడీపీ సభ్యులపై వైసీపీ సభ్యులు దాడి చేశారు. కానీ మేం వారిపై దాడి చేసినట్లు సాక్షి పత్రిక, వైసీపీ ఎమ్మెల్యేలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. వైసీపీ అసత్యాలు సాక్షి పత్రిక సాక్షిగా బట్టబయలయ్యాయి. నిన్న టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని సభకు హాజరుకాలేదు. స్పీకర్ సస్పెండ్ చేసిన పేర్లలో భవాని పేరు లేదు. పాత ఫోటోలను జతచేసి నిన్న వైసీపీ సభ్యులపై దాడి చేసినట్లు అసత్య వార్తలు ప్రచురిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది. సాక్షి పత్రిక అబద్ధాలపుట్ట అనడానికి ఈవార్త ఒక నిదర్శనం. మొన్న సభలో రామోజీ రావుని మోకాళ్లపై నిల్చోబెట్టాలన్న సభ్యులు.. ఈ తప్పుడు వార్తకు ఏం సమాధానం చెబుతారు? ఈ తప్పుడు వార్తకు సమాధానం చెప్పేందుకు సభకు ఎవరిని పిలిపిస్తారో చెప్పాలి. వైఎస్ భారతిరెడ్డిని పిలిపిస్తారా? ఎవరిని పిలిపించి సమాధానం చెబుతారు? రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్యం పట్ల విలువలు, విశ్వసనీయతతో ప్రతిపక్ష సభ్యులు పనిచేస్తున్నారు. సత్యమేవ జయతే అనే శీర్షికతో పత్రిక నడుపుతూ తప్పుడు ఫోటోలు, పాత ఫోటోలతో వార్తలు ప్రచురించడం నీతిమాలిన చర్య. నేను అసభ్య పదజాలం వాడినట్లు అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. దమ్ముంటే అసెంబ్లీలో జరిగిన ఘటనకు సంబంధించిన వీడియోలను బయటపెట్టాలి. సాక్షి పత్రిక, వైసీపీ నాయకులు అసత్యాలు ప్రచారం చేయడం ఇకనైనా మానుకోవాలి లేకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని డోలా బాల వీరాంజనేయ స్వామి హెచ్చరించారు.

# చంద్రన్న చాణక్యం... లోకేష్ పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

అసంతృప్తి, అసహనం తో పాటు ఉద్యోగ వర్గాలు, యువత ఆలోచనా సరళిలో మార్పు ఇందుకు ప్రధాన కారణంగా పేర్కొనవచ్చు. ఈ ఎన్నికలు కేవలం ప్రభుత్వ వ్యతిరేకతనే కాదు, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పట్ల సానుకూలత ను ప్రస్ఫుటం చేశాయని చెప్పవచ్చు. ఈ రాష్ట్రాన్ని, భావితరాల భవిష్యత్ ను చంద్రబాబు మాత్రమే కాపాడగలరన్న నమ్మకం అన్నివర్గాల ప్రజలలో రోజురోజుకు అధికమవుతోంది. ప్రధానంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరుపుతున్న యువగళం పాదయాత్ర క్షేత్ర స్థాయిలో తీవ్ర ప్రభావం చూపుతున్నది. నారా లోకేష్ పట్ల కేవలం యువతలో నే కాకుండా అన్నివర్గాల లో భరోసా పెరుగుతున్నది. కేవలం 50 రోజులైనా నిండక ముందే యువగళం పాదయాత్ర ఒక ప్రభంజనం లా మారింది. ముందుముందు యువగళం రాష్ట్ర వ్యాప్తంగా సునామీ సృష్టించే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పార్టీ అధినేత చంద్రబాబు సైతం నవయువకునిలా పార్టీ శ్రేణులను పరుగులు పెట్టిస్తున్నారు. పార్టీ ప్రతిష్టను పెంచటంతో పాటు అధికార పార్టీ వైఫల్యాన్ని ఎండగట్టడం లో చంద్రబాబు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. వీటన్నింటికీ తోడు టిడిపి శ్రేణుల్లో గతంలో ఇంతకు ముందెన్నడూ లేనంత పట్టుదల కానవస్తుంది. ప్రాణాలకు తెగించి క్షేత్రస్థాయిలో పోరాడుతున్న తెగువ శ్రేణుల్లో కన్పిస్తోంది. ఇందుకు చంద్రబాబు రగిల్చిన స్ఫూర్తి, లోకేష్ చూపుతున్న పోరాట తత్వం ప్రధాన కారణమని చెప్పక తప్పదు. రానున్న ఎన్నికల వరకు ఇదే స్ఫూర్తి కొనసాగితే టిడిపి అప్రతిహత విజయాన్ని నమోదు చేస్తుందనటం లో సందేహం లేదు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ప్రధానంగా మూడు అంశాలను ప్రస్ఫుటం చేస్తున్నాయి. టిడిపి పట్ల ప్రజల్లో నమ్మకం పెరుగుతుండటం, వైసీపీ పట్ల ప్రబలుతున్న వ్యతిరేకత, అక్రమాలు, దౌర్జన్యాలు, ప్రలోభాలు ఎల్లవేళలా చెల్లుబాటు కాకపోవటం. నిన్న మొన్నటి వరకు టిడిపి శ్రేణుల్లోనూ అక్కడక్కడా వైసీపీ దౌర్జన్యాలు పట్ల భయాందోళనలు తొంగిచూసేవి. సమయం వచ్చే వరకు వేచి చూడాలని, అప్పటివరకు గుంభనంగా వుండాలన్న ధోరణి కనిపించేది. ప్రభుత్వ పథకాలు నిలిపివేస్తామని వాలంటీర్ ల బెదిరింపులు సైతం అందుకు ఒక కారణంగా భావించవచ్చు. అయితే ప్రభుత్వ పథకాల లో డొల్లతనం ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థం కాసాగాయి. అవి కేవలం ప్రచారార్భాటమే నన్న సత్యాన్ని గ్రహించసాగారు. దీంతో వారు బాహాటంగానే గళం వినిపించసాగారు. వైసీపీ అధినేత సొంత ప్రాంతమైన పశ్చిమ రాయలసీమ ప్రాంతంలోనూ ఆ పార్టీకి చేదు ఫలితం రావటం అందుకు నిదర్శనం. ఈ ఫలితాల పట్ల అధికార పార్టీ నాయకులు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నప్పటికి, లోలోన వారిని భయం పట్టి పీడిస్తోంది. దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు సైతం ఇప్పుడు దారులు మూసుకుపోయాయి అని వైసీపీ నాయకులు లోలోన మథనపడుతున్నట్టు సమాచారం.

# వైసిపిని కలవరపరుస్తున్న అంతరాత్మప్రబోధం

(మొదటిపేజీ తరువాయి)

చెందిన మహిళ పంచుమర్తి అనూరాధను పోటీకి నిలపాలన్న చంద్రబాబు నిర్ణయం వైసీపీ లో ప్రకంపనలు రేపుతోంది. ఉన్నత విద్యావంతురాలు, వివాద రహితురాలు, పోరాటపటిమ కలిగి వుండటంతో పాటు బిసిలలో అత్యంత ప్రధానమైన చేనేత వర్గానికి చెందిన అనూరాధను టిడిపి పోటీకి నిలపటంతో పోటీ రసకందాయంగా మారింది. ప్రత్యర్థి పార్టీలు సైతం అనూరాధను ఇప్పటివరకు వ్యక్తిగతంగా వేలెత్తి చూపిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలోనే సొంత పార్టీలో అధినేత వైఖరి, గ్రూపు రాజకీయాలు పట్ల విసుగు చెందిన వైసీపీ ఎమ్మెల్యే లు ఆత్మప్రబోధానుసారం అన్న మార్గాన్ని ఎంచుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ ఎన్నికలకు సంబంధించి వైసీపీ, టిడిపిలు రెండూ విప్ జారీ చేశాయి. అయితే వైసీపీ లో ఎంతమంది ఎమ్మెల్యేలు విప్ కు కట్టుబడి ఉంటారన్న సందేహం తలెత్తుతుంది. విప్ ను ధిక్కరించి ఓటేస్తే అనర్హత వేటు పడగలదన్న భయం ఇంతకు ముందు ఎమ్మెల్యే లలో వుండేది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో విప్ ను ధిక్కరించినా, వారిపై అనర్హత వేటు వేసే సాహసానికి అధికార పార్టీ పూనుకోదని వైసీపీ నేతలు చర్చించుకుంటున్నారు. ఒకవేళ ఆ పరిస్తితి వచ్చిన పక్షంలో టిడిపి లో గెలిచి తమవైపు వచ్చిన నలుగురు ఎమ్మెల్యే ల విషయంలోనూ అదే వర్తిస్తుంది. కనుక ఆ దిశగా చర్యలకు ఉపక్రమించే అవకాశం లేదన్న భావన వ్యక్తం అవుతోంది.

అంతేగాక ఏ క్షణంలో అయినా ముందస్తు ఎన్నికలు రాగలవన్న ప్రచారం జరుగుతుండటం, ఒకవేళ అనర్హత వేటు పడినప్పటికీ, సాధారణ ఎన్నికలకు కేవలం ఏడాదే సమయం ఉన్నందున, ఈలోగా ఉపఎన్నిక జరిగే అవకాశం వుండక పోవచ్చు అన్న భావన వ్యక్తం అవుతోంది. వీటన్నింటికీ తోడు తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రజాతీర్పు పలువురు వైసీపీ సభ్యులలో ఆలోచన రేకెత్తించిన సూచనలు కన్పిస్తున్నాయి. శాసనసభ ఆవరణలో అధికార పార్టీ నిర్వహించిన మాక్ పోలింగ్ కు దాదాపు 15 మంది సభ్యులు గైర్హాజరు అయినట్టు వార్తలు వెలువడ్డాయి.

ఉగాది పండుగ రోజు అధికార పార్టీ సభ్యులు అందరినీ క్యాంప్ కు చేర్చి, మరోసారి మాక్ పోలింగ్ నిర్వహించేందుకు సన్నాహాలు జరుపుతున్నట్టు వైసీపీ లో చర్చ జరుగుతున్నది. ఏదిఏమైనా పార్టీ అధినాయకత్వం జారీ చేసిన విప్ పట్ల వైసీపీ సభ్యులు అంత సీరియస్ గా వున్న సూచనలు కానరావడం లేదు. ఈ పరిణామాల నేపథ్యంలోనే టిడిపి అభ్యర్థి విజయావకాశాలు మరింత మెరుగయ్యాయి. ఈ నెల 23 వ తేదీన జరుగనున్న ఎన్నికలలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు అంతరాత్మ ప్రబోధానికి ఏ స్థాయిలో కట్టుబడి వుంటారో బహిర్గతం కానున్నది.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పుతో జగన్ మతిభ్రమించింది. అందుకే పసలేని అసంబద్ధ ఆరోపణలతో పవిత్రమైన శాసనసభ అపవిత్రంఅయ్యింది. అసెంబ్లీ సాక్షిగా కట్టుకథలు అల్లి, ప్రజల్ని నమ్మించే ప్రయత్నం జరిగింది.

– కూన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే

## దళితులకు మనుగడ లేకుండా చేస్తున్న వైసిపి



సమాజంలో దళితులకు రక్షణ లేకుండా వారికి మనుగడ లేకుండా చేస్తున్న ఈ ప్రభుత్వం వైఖరి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సివస్తుందని తెలుగుదేశం పార్టీ విశాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్ హెచ్చరిక జారీ చేసారు. జరిగిన ఘటనకు వైఎస్సార్ సీపి ఎమ్మెల్యే సుధాకర్, చింతలపూడి ఎమ్మెల్యే లు బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే జరగబోయే పరిణామాలు ఊహించలేరని ఈ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే సుధాకర్ కి, చింతలపూడి ఎమ్మెల్యే ఎలిజాకి గోవింద్ హెచ్చరించారు. అలాగే ఎమ్మెల్యే సుధాకర్ ని చింతలపూడి ఎమ్మెల్యే ని సస్పెండ్ చేయాలనీ. దళితులపై చిన్న చూపు చూసిన దళితులపై దాడులు చేసిన ఈ ఉద్యమాన్ని తీవ్ర తరం రాష్ట్ర వ్యాప్తంగా చేస్తామని బుడుమూరి చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పి జయరాజ్, దళిత నాయకులు, గంట్యాడ ఆదినారాయణ, బల్లవరపు చిన్ని చెన్నఅశోక్. సీ ఎం రమణ, గరికిన ప్రతాప్ కోరాడ చిన్న చింతపల్లి చిన్న పోలరావు హేమ అశోక్ ఏ రేఖ తదితరలు పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయంలో జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు పి ఎం జె బాబు. వెంకన్న యాదవ్. చిట్టి మోహన్. రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి సింతు సుధాకర్. పార్లమెంటుపేట ఐటిఐ అధ్యక్షులు ప్రధాన విజయరం. పార్లమెంటరీ పార్టీ మీడియా కోఆర్డినేటర్ జామి బీమ్ శంకర్ పార్లమెంటరీ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కలగ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## యువగళం పాదయాత్రలో పాల్గొన్న గంటా

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, విశాఖపట్నం పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పైలా ప్రసాదరావు, గొంప కృష్ణ.



నారాలోకేష్ యువగళం సందర్భంగా ఒడిసిలో మాజీ ఎడ్యుకేషన్ మినిస్టర్ గంట శ్రీనివాసరావుని కలిసిన చిలమత్తూరు టిడిపి సోల్జర్స్.

# స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌పై ఆరోపణలన్నీ కట్టుకథలే : నక్కా ఆనందబాబు

స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ లోఅవినీతి జరిగితే, దానికి సంబంధించిన ఒప్పందం మొదలు, ప్రాజెక్ట్ కార్యకలాపాలు అమలు వరకు భాగస్వాములైన అధికారుల్ని ఏపీ సీఐడీ ఎందుకు విచారించదు? సీమెన్స్ సంస్థను, దానిలోని ఉద్యోగుల్ని సీఐడీ ఎందుకు ఇప్పటివరకు టచ్ చేయలేదని మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు అన్నారు. ప్రాజెక్ట్ వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వవాటా రూ.371కోట్లు అయితే, ఆమొత్తంసొమ్ము మాయమైతే, రాష్ట్రంలో స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ ఎలా అమలైంది. కళాశాలల్లో నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఎలా ఏర్పడ్డాయని ఆయన అన్నారు. 2.94లక్షల మంది యువత శిక్షణ ఎలా పొందారు. 70 వేలమందికి ఉద్యోగాలు ఎలా వచ్చాయో జగన్ చెప్పాలని, 28 రాష్ట్రాల ముఖ్యమంత్రుల వద్ద ఉన్న సొమ్ము మొత్తం కలిపినా జగన్ సొమ్ముకి సరిపోదు. అంతసొమ్ము అక్రమమార్గంలో కొల్లగొట్టినవ్యక్తి, మచ్చలేని చంద్రబాబుపై ఆరోపణలుచేస్తుంటే తెలుగు ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన అన్నారు. ఎక్కడా, ఎలాంటి అవినీతిలేని స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ పై జగన్మోహన్ రెడ్డి పవిత్రమైన అసెంబ్లీలో నిన్న 2 గంటలపాటు అసంబద్ధ ఆరోపణలు చేశాడని, దొంగే దొంగదొంగ అన్నట్టుగా ముఖ్యమంత్రి వ్యవహార శైలి ఉందని, రూ.371 కోట్ల అవినీతిసొమ్ము ఎక్కడి నుంచి ఎవరికి వచ్చిందో చెప్పకుండా ఊరికే నిందారోపణలు చేయడం సిగ్గుచేటని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబు స్పష్టంచేశారు. మంగళగిరిలోని



పార్టీజాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్షలకోట్ల అవినీతికిపాల్పడి, సీబీఐ ఈడీ విచారణలు ఎదుర్కొని, రూ.43 వేలకోట్లు ఈడీ జప్తు చేస్తే, 16నెలలు జైల్లో ఉండి వచ్చిన జగన్, మచ్చలేని చంద్రబాబునాయుడిపై అవినీతిఆరోపణలు చేస్తుంటే, రాష్ట్రప్రజలు నవ్వుకుంటున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ లో షెల్ కంపెనీల ద్వారా అవినీతి సొమ్ము విదేశాలకు వెళ్లి తిరిగి హైదరాబాద్ కు వచ్చిందని జగన్ రెడ్డి ఆరోపిస్తున్నారు. ముఖ్యమంత్రి వద్ద ఆధారాలు ఉంటే ఎందుకు బయటపెట్టడంలేదు? ఎవరి అకౌంట్ కి, ఏ నంబంర్ అకౌంట్ కి ఎంత డబ్బులు వచ్చాయో ఎందుకు చెప్పలేకపోతున్నారు. లేని అవినీతిని చంద్రబాబు నాయుడికి అంటించడానికి జగన్ రెడ్డి మూడేళ్లుగా విశ్వప్రయత్నం చేస్తున్నాడు. కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లుగా నిన్న అసెంబ్లీలో జగన్ రెడ్డి తీరు ఉంది. షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి వాటి ద్వారా తన కంపెనీల్లోకి అవినీతి సొమ్మును మళ్లించుకున్న చరిత్ర జగన్ రెడ్డిది. మారిషస్, లక్సెంబర్గ్, బ్రిటీష్ వర్జీనియా ఐలాండ్ లాంటి దేశాల్లోనూ జగన్ రెడ్డి షెల్ కంపెనీలు పెట్టిన మాట వాస్తవం కాదా? బాలినేని శ్రీనివాసరెడ్డికి చెందిన సొమ్ము, హవాలా ద్వారా చెన్నైలోని జగన్ షెల్ కంపెనీలకు తరలిస్తుండగా పట్టుబడింది నిజంకాదా? ఆ వెంటనే జగన్ భార్యభారతి చెన్నైలోని కంపెనీ డైరెక్టర్ పదవికి రాజీనామాచేయలేదా? ఆర్థిక లావాదేవీల్లో ఉగ్రవాదులు వాడే భాష కూడా జగన్ రెడ్డికి బాగా తెలుసు. తెలుగురాష్ట్రాలకు క్విడ్ ప్రోకో, మనీలాండరింగ్ ను పరిచయం చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డే. జగన్ ముఖ్యమంత్రి అయిన దగ్గరనుంచీ లక్షలకోట్లు కొల్లగొట్టి, హవాలాద్వారా విదేశాలకు తరలిస్తూనే ఉన్నాడు. తన కేబినెట్ లో మంత్రిగా పని చేసిన బాలినేని శ్రీనివాసరెడ్డి, హవాల ద్వారా కోట్లాది రూపాయలు చెన్నైకి తరలిస్తుంటే పట్టుకున్నారు. ఆసొమ్ము ఎక్కడికి పోతుందా అని ఆరాతీస్తే, చెన్నైలో ఒకే అడ్రస్ తో నాలుగుషెల్ కంపెనీలు ఉన్నట్టు గుర్తించారని ఆయన అన్నారు. ఈ విధంగా లక్షలకోట్లు కొట్టేసి జైలు కెళ్లింది చాలక, సిగ్గులేకుండా ఇంకా ఏముఖం పెట్టుకొని చంద్రబాబుపై ఆరోపణలు చేస్తున్నాడని, చంద్రబాబు నాయుడు తప్పుచేశాడని నిరూపించడానికి రాజశేఖర్ రెడ్డి ప్రయత్నించి భంగపడ్డారని ఆయన గుర్తు చేశారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

2024 ఎన్నికల సునామీలో వైసీపీ బంగాళాఖాతంలో కలవడం ఖాయం. జగన్ రెడ్డి జైలుకు పోవడం ఖాయం. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం!

- గొల్లపల్లి సూర్యారావు,మాజీమంత్రి



## నిఘా వ్యవస్థను నిర్వీర్యం చేసి అక్రమాలకు పాల్పడుతున్న ద్వారంపూడి

### కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు



నిఘా వ్యవస్థను నిర్వీర్యం చేసి అసాంఘిక, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పాల్పడు తున్నాడని, స్మార్ట్ సిటీ కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్ మూతపడడానికి కారణం ఎమ్మెల్యే అని, రౌడీలు, గుండాలు, దోపిడీల నగరంగా కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి మార్చేసాడని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. మంగళవారం స్మార్ట్ సిటీ కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్ అండ్ కమ్యూనకేషన్ సెంటర్ను ఆయన సందర్శించి నిలిచి పోయిన సీసీ కెమెరాల నిర్వహణ వ్యవస్థను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 98 కోట్ల రూపాయలతో ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఏర్పాటు చేసిన నిఘా కెమెరాల వ్యవస్థ ప్రస్తుత ఎమ్మెల్యే ద్వారంపూడి నిర్వీర్యం చేసి రౌడీలు, గూండా లతో బాటుగా దొంగలను ప్రోత్సహించి తన చీకటి సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటు న్నారని. గతంలో నగరంలో ఏ మూలన నేరాలు జరిగినా దొంగలను సిసి కెమెరా ఫుటేజ్ సహకారంతో ఆ కేసులను ఛేదించి ప్రజలకు మేలు జరిగేదని, ప్రస్తుతం నగరంలో ఆ పరిస్థితి లేదన్నారు. నేరా లు, రౌడీయిజం, గూండా గిరి చేసే వాళ్ళు ఎమ్మె ల్యే ద్వారంపూడి మనుషులే కావడం విశేషమ న్నారు. కేవలం 6 కోట్ల రూపాయల నిధులు స్టేర్ లైట్ కంపెనీకి చెల్లించకుండా ఎమ్మెల్యే ఆదేశం ఇవ్వడంతో నగర పాలక సంస్థ నిధులు చెల్లించ కపోవడంతో వల్ల నిఘా వ్యవస్థ నిర్వహణ నిర్వీర్యం అయిందని ఆయన అన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : డా. దాసరి శ్యామ్



నిన్న మొన్న కురిసిన అకాల వర్షాలకు నీట మునిగిన పంటలను తెలుగుదేశం పార్టీ జీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వర రావు, దళిత రైతు తాళ్లూరు వెంకటేశ్వరరావుతో కలిసి తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం మండలంలో శ్రీనివాసపురం తోటపల్లి గ్రామాల మధ్య ఉన్న పంటలను పరిశీలించి స్థానిక రైతులు పోల్నాటి ప్రభాకర్ రావు ప్రభాకర్ రావు కౌలు రైతు కట్టెడి సురేష్ లను పరామర్శించారు. ఈ సందర్భంగా కౌలు రైతు కట్టెడు సురేష్ మాట్లాడుతూ 27 ఎకరాలు కౌలుకు తీసుకుని టొబాకో పంటను పండించామని చక్కటి రంగుతో సీజన్ కి వచ్చిన తర్వాత ఈ అకాల వడగండ్ల వర్షాలతో మాకు కన్నీటిని మిగిల్చాయని అప్పులు చేసి మరి 27 ఎకరాల్లో కౌలుకు తీసుకుని టుబాకో పంటను వేశామని ఇప్పుడు ఈ అకాల వర్షాలతో నష్టాలతో అప్పుల పాలైపోతున్నామని ప్రభుత్వం వెంటనే స్పందించి మాకు సహాయాన్ని అందించాలని లేనిపక్షంలో అప్పుల బాధతో జీవితాన్ని వెల్లదీయాలని ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలని అభ్యర్థించారు.

## ఉద్యానవన పంటల రైతులను ఆదుకోవాలి : పాలకుర్తి శ్రీనివాస్



ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడిలో గత రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు ఈదురు గాలులకు ఉద్యానవన పంటలు నేలకి ఒరిగాయి. వర్షాలకు పెదశంకర్లపూడి గ్రామంలో దెబ్బ తిన్న పంట పొలాలను జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్, తెలుగు రైతు కమిటీ సభ్యులు పరిశీలిం చారు. ఈ సందర్భం గా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజక వర్గంలో సుమారు 250 హెక్టర్లలో పంట నష్టం ఏర్పడినట్లుగా గుర్తించాం అన్నారు. ఎకరానికి 40 వేలు నుండి 60 వేలు పంట నష్టం ఏర్పడింది అన్నారు.ఉద్యాన పంటలలో కొన్ని చోట్ల పంటతో పాటు మామిడి చెట్లు కూడా నేలకొరగడంతో రైతులు పూర్తిగా నష్ట పోయారు అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎకరానికి 30 వేలు తక్కువ కాకుండా నష్ట పరిహారం చెల్లించి వెంటనే ఆదుకోవాలి అని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## టిడిపి ఎమ్మెల్యేలపై దాడి ప్రభుత్వ ఉద్దేశ్యమే : ముద్దరబోయిన



చట్టసభల సాక్షిగా దళిత శాసనసభ్యునిపై అధికార మదంతో అధికార పార్టీ శాసనసభ్యులు దాడికి దిగడం దళితులపై ప్రభు త్వానికి ఉన్న ఉద్దేశాన్ని చూపుతోందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చట్టాలను రూపొందించి అమలుపరచాల్సిన శాసన సభలోనే చట్టాలను అపహాస్యం పాలు చేసేలా ఎస్సీ వర్గానికి చెందిన శాసనసభ్యునిపై దాడి చేయడం దారుణం అన్నారు. నిజంగా దళితులపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే దాడి చేసిన సభ్యులను అనర్హునిగా ప్రకటించాలని ముద్దరబోయిన డిమాండ్ చేశారు. రాష్ట్ర చరిత్రలో ఇటువంటి సంఘటన మునుపెన్నడు జరగలేదన్నారు. ముందు ముందు జరగకుండా ఉండా లంటే ప్రతిపక్ష సభ్యునిపై దాడి చేసిన వారిని తక్షణం అనర్హుడిగా ప్రకటించాలన్నారు. అలా చేస్తేనే మున్ముందు ప్రజల్లో విశ్వాసం ఉంటుందన్నారు. పులివెందుల ఫ్యాక్షన్ చట్టసభల్లో కూడా చేరింది అని ఎందుకు నిన్నటి సంఘటనే నిదర్శనం అన్నారు. జగన్ రెడ్డి తన పాలనలో చివరి సంవత్సరం అయినా తాను ఇచ్చిన హామీలపై నిలబడతారా అని ముద్దరబోయిన ప్రశ్నించారు.




## రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే ఇది చీకటిరోజు

శాసనసభ గౌరవాన్ని మంటగలిపారని, టీడీపీ ఎమ్మెల్యేలపై దాడిని ఖండిస్తూ నెల్లూరు టీడీపీ నగర అధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు మాట్లాడారు. అంగన్వాడీ నిరసనను డైవర్ట్ చేయడానికే ఈ డ్రామా పక్క ప్లాన్ ప్రకారమే దాడి చేశారని, మావాళ్లను కొట్టి మళ్లీ సిగ్గు లేకుండ మాపైనే రివర్స్‌లో నాటకాలు ఆడుతున్నారు. ఇదెక్కడి ప్రజాస్వామ్యమని ఆయన దుయ్యబట్టారు. మీ అరాచకాలకీ, దాడు లకి భయపడే రోజులు పోయాయని, ప్రజలే తిరగబడే రోజులు వచ్చేసాయన్నారు. సైకోలను తరిమికొట్టాలంటే ప్రజల తిరుగుబాటు తప్ప మరోదారి లేదని ప్రజలు గ్రహించారని. దీనికి నిదర్శనం మొన్న పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ ప్రభంజనమని ఆయన అన్నారు.

## యిర్రింకి సాయిబాబు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం



వీరవాసరం మండలం చింతల కోటిగర్వు గ్రామంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు యిర్రింకి సాయిబాబు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి తోట సితా రామలక్ష్మి, రాష్ట్ర కోశాధికారి శ్రీమెంటే పార్థసారది, వీరవాసరం మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి వీరవల్లిదుర్గా భవాని చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లేపర శ్రీనివాసరావు,కార్యదర్శి వీరవల్లి శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు ఎరక రాజు గోపాలకృష్ణరాజు,రాష్ట్ర ఎస్ సి ఎల్ కార్యదర్శి అడిదల చిరంజీవి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి రాయపల్లి వెంకట.ఈ సమావేశంలో పార్టీ బలోపేతం కోసం క్లస్టర్ ఇన్చార్జి లు యూనిట్ ఇంచార్జి లను బలోపేతం చేయడానికి సెక్షన్ ఇంచార్జిలను వెంటనే నియమించుకుని కార్యాచరణ చేయనున్నారు.



అనపర్తి నియోజకవర్గం అనపర్తి మండలం అనపర్తి పాత హరిజన పేటలో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఇంటి ఇంటికి వెళ్ళి ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయ సేకరణ పత్రంలో వివరములు సేకరించారు.



అనపర్తి నియోజకవర్గం అనపర్తి మండలం అనపర్తి మహాలక్ష్మి పేటలో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఇంటి ఇంటికి వెళ్ళి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయ సేకరణ పత్రంలో వివరములు సేకరించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



రాష్ట్రంలో షెల్ కంపెనీలకు జగనే ఆద్యుడు. 20 ఏళ్ల క్రితమే షెల్ కంపెనీలు, క్విడ్ ప్రో కో చేసిన వ్యక్తి జగన్. నేడు ఆ బురద వేరే వారికి అంటించే ప్రయత్నం చేస్తున్నారు. - ధూళిపాళ్ల నరేంద్ర

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



మచిలీపట్నం మండలం ఎస్.ఎన్ గొల్లపాలెం. సీతారాంపురంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకి నీట మునిగి దెబ్బతిన్న మినుము, వేరుశనగ పంటలను మాజీ మంత్రి కొల్లు రవీంద్ర. పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పెట్టుబడి ఎకరానికి 35 వేలు రూపాయలు ఖర్చు అవుతుందని పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సరికి రైతుకు కన్నీరు మిగిల్చాయి అన్నారు. తీర ప్రాంతాల్లో మెట్ట ప్రాంతాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బందరు మండలంలో మినుము పంట రైతులు 5 వేల ఎకరాలు పంట తడిచి పోయిందనే మూడు రోజులు గడిచిన ఇప్పటివరకు ఏ అధికారి పట్టించుకోలేదని అన్నారు. రైతు పార్టీ అని చెప్పే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులను ఆదుకోవాలని వెంటనే అధికారులు స్పందించి తడిచిన పంటను లెక్కించి రైతులను అందుకోవాలని అన్నారు.

## ఎమ్మెల్యేలపై దాడి దుర్మార్గం: దేవినేని ఉమ



దళిత ఎమ్మెల్యే డోలా వీరాంజనేయ స్వామి, గోరంట్ల బుచ్చియ్య చౌదరిపై వైసీపీ ఎమ్మెల్యేలు దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని దేవినేని ఉమ అన్నారు. రాష్ట్రంలో సైకో పాలనపై ప్రజలు తిరుగుబాటు చేశారు. దాని ఫలితమే మూడు పట్టభద్ర ఎన్నికల్లో వైసీపీ ఓటమి అని అన్నారు. రాష్ట్రం ఎంత నష్టపోతోందో చూసి చైతన్యంతో, ధైర్యంతో ముందుకొచ్చి ఓటు వేశారు. బాబాయ్ గొడ్డలిపోటు. కోడి కత్తి డ్రామా తరహాలోనే ఇప్పుడు సభలో వైసీపీ వ్యవహారం ఉంది. వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు దర్యాప్తు ఆలస్యంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అసలు ఇన్నిరోజులుగా వివేకా హత్య కేసు దర్యాప్తు ఎందుకు పూర్తి చేయడం లేదని సీబీఐపై సుప్రీంకోర్టు ప్రశ్నల వర్షం కురిపించింది. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే సీఎం జగన్ ఢిల్లీకి వెళ్లారు. కేసుల మాఫీ కోసమే సీఎం ఢిల్లీ వెళ్లారు ! ఢిల్లీ వెళ్లి ఏం సాధించుకొచ్చారని అన్నారు.

## ప్రశ్నించేవారిపై దాడులు చేయడం హేయం



తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు జీవో నెంబర్ 1పై పోరాడుతుంటే వారిపై శాసనసభలో దాడి చేయడాన్ని ఖండిస్తూ ఈరోజు బోసుబొమ్మ సెంటర్ లోని అంబేడ్కర్ గారి విగ్రహం వద్ద తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శావల దేవదత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శావల దేవదత్ మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న నాయకులు ప్రశ్నిస్తే వారిపై దాడులు చేయడం అన్నది హేయమైన చర్య.ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటమిని తట్టుకోలేక ప్రజల నుండి వైసీపీ ప్రభుత్వ ఓటమిని దృష్టి మరల్చేందుకు కుల ప్రాతిపదికగా పరిపాలించే సైకో రెడ్డి దళిత ఎమ్మెల్యే అని కూడా చూడకుండా దాడి చేయించి భారత రాజ్యాంగం అపహస్యం చేస్తూ రాజారెడ్డి రాజ్యాంగాన్ని ప్రజలపై రుద్దుకున్నారని మీ దురాగతాలు ఆగడాలు దౌర్జన్యాలు మరెన్నో రోజులు సాగవని 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడం సత్యమని అనంతరం జరిగే పరిణామాలకు ఇప్పటి ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు.

## నారా దేవాన్ష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు: దేవినేని ఉమ



జాతీయ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు.భువనేశ్వరిల ముద్దుల మనవడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, బ్రహ్మణిల ముద్దుల కుమారుడు చిన్నారి నారా దేవాన్ష్ కు జన్మదిన శుభాకాంక్షలు .ఆశీస్సులు అందజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు. దేవాన్ష్ మంచి నడవడికతో విద్యా బుద్ధులు నేర్చుకొని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఆ దివ్యదేవుని ఆశీస్సులు మెండుగా పొందాలని ఆకాంక్షిస్తూ మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ముందుగా తెలుగు దేశం పార్టీ కుటుంభ సభ్యులు, పిల్లలచే దేవాన్ష్ జన్మదిన కేక్‌ను కట్ చేయించి శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం పిల్లలకు , పెద్దలకు మిఠాయిలు పంపిణీ చేశారు.దేవాన్ష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మైలవరంలో నిర్వహించబడుతున్న అన్నా క్యాంటిన్ లో 249 వ రోజు అన్న దానం చేపట్టారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమములో భాగముగా ఈరోజు వినుకొండ పట్టణంలోని 8 వార్డుల్లో పట్టణ టిడిపి అధ్యక్షులు పి.వి.సురేష్ బాబు అధ్వర్యంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జి.వి.ఆంజనేయులు.



### అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజు..

పవిత్రమైన శాసనసభలో మన పార్టీ దళిత శాసన సభ్యుడు డోలా బలవీరాంజనేయ స్వామిపై వైసిపి వాళ్ళు దాడిచేసినందుకు నిరసనగా పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పీ.వీ సురేష్ బాబు అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు పాల్గొని ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



టీడీపీ దళిత శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి, సీనియర్ నాయకుడు, గోరంట్ల పై వైసీపీ సభ్యులు సుధాకర్‌బాబు చేసిన దాడిని వ్యతిరేకిస్తూ ఫిరంగిపురం మండల కేంద్రము లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన.



నారా దేవాన్ష్ జన్మదినం సందర్భంగా నందిగామ అన్న క్యాంటీన్ నందు మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగినది.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో 3/3 టీడీపి గెలవడం సంతోషదాయకం. ఎమ్మెల్సీ ఎన్నికలతో ప్రజలలో స్పష్టత వచ్చింది. 2024లో జరిగే ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయం. జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి.

- గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే

# నష్టపోయిన రైతులందరినీ ఆదుకోవాలి

మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



అకాల వర్షాలతో సంగం మండలం తలుపూరుపాడు ప్రాంతంలో దెబ్బతిన్న వరి పైరును పరిశీలించి మీడియాతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలతో వరి, మిర్చి, పత్తి, శనగ, అరటి తదితర పంటలకు లక్ష ఎకరాల్లో నష్టం వాటిల్లిందని అన్నారు. నెల్లూరు జిల్లాలో ఆరు వేలకు పైగా ఎకరాల్లో వరి, వెయ్యి ఎకరాల్లో శనగ దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. మిగిలిన పంటలకూ తీవ్ర నష్టం జరిగిందన్నారు. పంట నష్టాన్ని అంచనా వేయడంలో విస్తీర్ణాన్ని అధికారులు చాలా తక్కువగా చూపుతుండటం దురదృష్టకర మన్నారు. నష్టాలను మళ్లీ అంచనా వేసి బాధిత రైతులకు త్వరితగతిన పరిహారం అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరుతున్నామని ఆయన అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆహార కొరత తో ధాన్యానికి ధర వస్తుందని ఆనందపడే సమయంలో అకాల వర్షాలు, వడగండ్లు పడి రైతులకు కడగండ్లు మిగిల్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కష్టాల్లో ఉండి నష్టపోతుంటే ఈ వ్యవసాయ మంత్రి లకు కనీసం పలకరించే తీరిక లేదు.ఇప్పటి మంత్రి కాకాణితో పాటు గతంలో ఉన్న కన్నబాబుకు కూడా ఆ ఆలోచనే రాకపోవడం దురదృష్టకరమన్నారు.

# టవర్ క్లాక్ సెంటర్ నందు నిరసన : పాశిం సునీల్



అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులపై జరిగిన దాడికి నిరసనగా నాయకులు, కార్యకర్తలతో కలసి పట్టణం లోని టవర్ క్లాక్ సెంటర్ నందున్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ నిరసన వ్యక్తం చేశారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వం చేస్తుంది. బ్రిటీష్ కాలం నాటి జీవో నెం1 గురించి మా శాసన సభ్యులు ప్రశ్నించడాన్ని జీర్ణించుకోలేని వైసిపి వారు సాక్షాత్తు స్పీకర్ సమక్షంలోనే దాడు లకు తెగబడటం దారుణం. దళిత ఎమ్మెల్యేలపై, దళిత ఎమ్మెల్యే చేత, ఒక సామాజిక వర్గంకు చెందిన వారిపై అదే సామాజిక వర్గంగా ఉన్న వారిచేత దాడులు చేయించేలా పక్కా ప్లాన్ ప్రకారం దాడిచేయించారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో చేదు ఫలితాలు పొందిన వైసీపీ అసహనంతో ఇలాంటి దాడులకు పాల్పడుతున్నదని ఆరోపించారు. సాక్షాత్తు సీఎం జిల్లాలో కూడా, మా నాయకుడు చంద్రబాబు నాయుడు నిలబెట్టిన అభ్యర్థి గెలిచారు. ఇటు వంటి ఘటనలును ఓర్చుకోలేక ఇలాంటి వాటికి పాల్పడిందని ఆయన విమర్శించారు.

# కొనకనమిట్లలో టిడిపి సర్వసభ్య సమావేశం : కందుల



కొనకనమిట్ల మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం మండల కేంద్రమైన కొనకనమిట్లలో జరిగింది. ఈ సందర్భంగా కొనకనమిట్ల మండల వైసీపీ నాయకుడు నాగంపల్లి గ్రామానికి చెందిన తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తన అనుచరులతో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు శక్తి మేర పనిచేసి మన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయానికి దోహదపడ్డారని పనిచేసిన ప్రతి నాయకులకు, కార్యకర్తలకు పాదాభివందనం చేస్తున్నానని ఆయన తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో గెలవాలంటే ఈ శ్రమ సరిపోదని నాయకులు, కార్యకర్తలు ఉదాసీనతను వీడి శక్తికి మించి పనిచేస్తేనే విజయం సాధిస్తామని కార్యకర్తలకు ఉద్బోధించారు. గతంలో కొనకనమెట్ల, తర్లుపాడు మండలాలకు వెలిగొండ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో తేవడానికి పాదయాత్ర చేసి రెండవ టన్నెల్ సాధించానని ప్రజలకు మన నాయకులు కార్యకర్తలు ఆ విషయాన్ని తెలియజేయాలని సూచించారు. వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయాలి. నికర జలాల కేటాయింపు, మార్కాపురం జిల్లా సాధన నినాదంతో ఈనెల 26వ తేదీ నుండి మండలంలోని వెలుగొండ స్వామి టెంపుల్ నుండి పాదయాత్ర ప్రారంభించబోతున్నానని మండలంలోని ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాద యాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కొనకనమిట్ల మండల తెలుగుదేశం, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గంపలగూడెంలో నారా చంద్రబాబు నాయుడు మనవడు నారా లోకేష్ బ్రాహ్మణిగారి తనయుడు దేవాన్ష్ పుట్టినరోజా సందర్భంగా కేసినేని శివనాథ్ (చిన్ని) సహకారంతో గంపలగూడెం మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తోటమాల కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.



మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మనవడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ కుమారుడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించబడిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : టిడిపి నేతలు



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు, అకాల వర్షాల వల్ల, వడగండ్ల వాన వల్ల నంద్యాల జిల్లాలో దెబ్బతిన్న పంటలను పరిశీలించడానికి నంద్యాల మండలం, దొర్నిపాడు మండలం, ఉయ్యాలవాడ, మండలంలోని వివిధ గ్రామాలలో సందర్శించి దెబ్బతిన్న మిరప, మొక్కజొన్న, మినుము, వరి పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులని ఆదుకోవాలని అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీ సిద్ధి సత్యనారాయణ, అర్జునాపురం సర్పంచ్ శ్రీ భూమా ప్రభాకర్ రెడ్డి ఉయ్యాలవాడ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ శేఖర్ రెడ్డి, అర్జునపురానికి సంబంధించిన హర్షవర్ధన్ రెడ్డి, బడ్డన్న పాల్గొన్నారు.



చిత్తూరు నియోజకవర్గం నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా చిత్తూరు పట్టణంలో ఎమ్మెల్సీ దొరబాబు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



స్కిల్ డెవలప్ మెంట్ కు సంబంధించి గుజరాత్ ఏ మోడల్ అమలు చేసిందో, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, చత్తీస్ గఢ్ అదే మోడల్ అమలు చేశాయి. మరి గుజరాత్‌లో కూడా గోల్ మాల్ జరిగిందని మీరు అనగలరా? - పయ్యావుల కేశవ్

## ఘనంగా నారా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలు



ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ కుమారుడు నారా దేవాన్ష్ పుట్టినరోజును ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నార. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ధర్మవరం పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న పాత అన్న క్యాంటీన్ వద్ద పేద ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు.ఈ సందర్భంగా నారాదేవాన్ష్ పుట్టినరోజును పురస్కరించుకొని ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ద్వారా పేదలకు ఉచిత భోజనం అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేధావులు,పట్టభద్రులు, గురువులు అందరూ కలిసి వైసిపి ప్రభుత్వ చెంప చెల్లుమనిపించారని, రానున్న రోజుల్లో వైసిపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని ఈ సందర్భంగా నాయకులు అన్నారు.

## సర్పంచులు కరెంట్ బిల్లులు కట్టవద్దు: బాబూరాజేంద్ర ప్రసాద్



కడప పట్టణంలోని శ్రీనివాస హాల్‌లో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల, గ్రామ పంచాయతీల పట్ల వ్యవహరిస్తున్న నిరంకుశత్వాన్ని బాబు రాజేంద్ర ప్రసాద్, లక్ష్మీ ముత్యాలరావులు తీవ్రంగా ఖండిం చారు. ఈ సందర్భంగా బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 12918 గ్రామపంచాయతీల సర్పంచులు ఎవ్వరు పంచాయతీల కరెంట్ బిల్లులు కట్టవద్దని, ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి 14, 15 వ ఆర్థిక సంఘాల ద్వారా పంచాయతీలకి పంపించిన రూ.8660 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించి తన సొంత అవసరాలకు వాడివేసుకుందని, అదేమంటే ఆ డబ్బులు కరెంటు బకాయిల కింద జమ చేసుకున్నామని చెబుతూనే, మరలా కరెంట్ బిల్లులు కట్టమని సర్పంచ్ల పై అధికారులు ఒత్తిడి తీసుకొస్తున్నారని, అయినా అసలు గత ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు ఉచిత విద్యుత్ని ఇచ్చారని, ఈ ప్రభుత్వం దానిని విస్మరిస్తూ ఏవో కుంటి సాకులు చెబుతూ పంచాయతీలకు కేంద్రం పంపిన నిధులు అన్నీ కూడా దారి మళ్ళీ ఇస్తుందని, అలాగే 15 వ ఆర్థిక సంఘం ద్వారా 2022 - 23 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు కేటాయించిన రూ.. 2.020 కోట్లు వచ్చినాయా? వస్తే ఆ నిధులు ఏమయ్యాయి? అని అడిగారు. లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం మా సర్పంచులను పూర్తిగా నిధులు, విధులు లేకుండా ఉత్సవ విగ్రహాలు లాగా మార్చి వేసిందని, మా నిధులు మా గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమ చేయకుంటే, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని అన్నారు.

## ఎమ్మెల్యేలపై దాడి హేయం: తిప్పేస్వామి



టీడీపీ ఎమ్మెల్యేలపై వైసీపీ రౌడీల దాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే బ్లాక్ డేగా నిలిచిపోతుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్నారు. మడకశిర తెలుగుదేశం పార్టీ కార్యాలయం బాలాజీ నగర్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ దళిత ఎమ్మెల్యే డోలా వీరాంజనేయ స్వామి,టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గోరెంట్ల బుచ్చయ్య చౌదరిలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శాసన సభను.. కౌరవ సభగా మార్చేస్తున్నారు. 75 ఏళ్ల వయసున్న ఎమ్మెల్యేపై అమానుషంగా దాడి చేశారు. వైసీపీ పాలన అంతా గుండాయిజంగానే కొనసాగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో సీఎం జగన్‌కు పిచ్చెక్కి ఇలా వ్యవహరిస్తున్నారు.

## ఎమ్మెల్యేలపై దాడి.. ఆంధ్రావనిలో ఇది చీకటి రోజు



అసెంబ్లీలో తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యేల పై వైసిపి ఎమ్మెల్యేలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. స్వతంత్ర ఆంధ్రావనిలో ఇది చీకటి రోజని టిడిపి నాయకులు అన్నారు. డోన్ పట్టణంలో తెలుగు దేశంపార్టీ కార్యాలయం నందు డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి జీర్ణించుకోలేకనే అసెంబ్లీలో టిడిపి ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, డోలా వీరాంజనేయ స్వామి పై వైసిపి ఎమ్మెల్యేలు అరాచక దాడికి పాల్పడ్డారని, రాజ్యాంగానికి విరుద్ధంగా వైసిపి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని అడగడం కూడా తప్పేనా అని ప్రశ్నించారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com



## ఘనంగా దేవాన్ష్ పుట్టినరోజు వేడుక

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ కుమారుడు చి".నారా దేవాన్ష్ జన్మదిన వేడుకలు పలమనేర్ పట్టణంలో మంగళవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని మార్కెట్ కమిటీ వద్ద మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. అనంతరం అన్న క్యాంటీన్లో పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.



## ఆక్రమణకు గురైన స్థలం పరిశీలన

మైదుకూరు మార్కెట్ కూడలి సమీపంలో వైసిపి నాయకుల కబ్జాకు గురైన విలువైన ప్రభుత్వ స్థలాన్ని టీడిపి నాయకులు, స్థానిక మహిళలు పరిశీలించారు. 108 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిగా గ్రామకంఠం గా నమోదయి ఉంటే 110 సర్వే నెంబరు డాక్యుమెంటును చూపించి కబ్జా చేస్తున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు.



దళిత ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయుల స్వామిని కొట్టిన వైసీపీ ఎమ్మెల్యేలు సుధాకర్ బాబు, వెల్లంపల్లి శ్రీనివాస్ ను స్పీకర్ చట్టపరమైన చర్యలు తీసుకోని హౌస్ నుండి శాస్వతంగా రానివ్వకుండా చేయాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ డిమాండ్ చేశారు. దళిత ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయుల స్వామిని డొక్కలో గుద్దడం ఇది ప్రజా స్వామ్యమా అని అన్నారు.



పీలేరు నియోజకవర్గం వాల్మీకి పురం మండలం లో అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలపై జరిగిన దాడిని ఖండిస్తూ మండల పార్టీ అధ్యక్షుడు గుర్రం మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది.

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/



అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచితంగా టిడ్కో ఇళ్లు ఇస్తామని జగన్ హామీ ఇచ్చి మోసం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం నిర్మించిన ఇళ్లను పూర్తి చేసి లబ్ధి దారులకు ఇవ్వకుండా అనేక నిబంధనలు పెట్టి పేదవారిని వైసీపీ ప్రభుత్వం వేధిస్తోంది. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు డోలా బాలవీరాంజనేయ స్వామిపై జరిగిన దాడికి నిరసనగా పాలకొల్లు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులూ కార్యకర్తలు పాలకొల్లు గాంధీ భోమ్మల సెంటర్ నందు నిరసన జరిపి డా.బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి వినతిపత్రం అందించారు.

## వైసిపి పైశాచిక చర్యలు పరాకాష్ఠకు చేరింది



బ్రిటీష్ కాలం నాటి జీవో నెంబర్ 1ను రద్దు చేయాలని కోరితే దానిపై చర్చకు అనుమతించని స్పీకర్ వద్ద తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు నిరసన తెలిపితే దాడులు చేయడం సరికాదని మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సోమవారం తెలుగుదేశం శాసనసభ్యులు దళిత శాసన సభ్యుడిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు చేసిన దాడులను ఆమె ఖండించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే ప్రతిపక్షాల గొంతు నొక్కాలని జీవో నెంబర్ 1 తీసుకొచ్చారని దానిపై చర్చించాలని తెలుగుదేశం నేతలు పట్టుబట్టడం. దానికి స్పీకర్ అంగీకారం తెలపకపోవడంతో నిరసన తెలపడం సరైన పద్ధతేనని అన్నారు. నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు ఉందని ఆమె పేర్కొన్నారు. అసెంబ్లీలో స్పీకర్ వద్ద ప్రతిపక్షాలు నిరసన తెలిపే అవకాశం ఉంటుందని స్పీకర్ వద్ద అధికార పార్టీ ఎమ్మెల్యేలకు పనేంటని ఆమె ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఇటువంటి పరిస్థితులు తాను ఎప్పుడూ చూడలేదని అన్నారు. సాధారణంగా ప్రతిపక్ష పార్టీ సభ్యులు స్పీకర్ వద్ద నిరసన తెలుపుతారని కానీ అధికార పక్షానికి స్పీకర్ పోడియం వద్దకు వచ్చి టిడిపి నేతలపై దాడులు చేయడం ఇదే తొలిసారి అని ఇది వైసీపీ నేతల రౌడీయిజానికి సాక్ష్యం అని అన్నారు. తెలుగుదేశం దళిత ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి. గోరంట్ల బుచ్చయ్య చౌదరిపై వైకాపా ఎమ్మెల్యేలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో అపజయాన్ని చవిచూసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దాన్ని తట్టుకోలేక తమకి ఇక ఓటమి తప్పదని ఇలా భౌతిక దాడులకు పాల్పడుతుందని ఆమె ఆరోపించారు.

ఓ దళిత శాసనసభ్యుడు డోలా బాల వీరాంజనేయ స్వామిపై వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే దాడులు చేస్తుంటే చర్యలు తీసుకోవాల్సిన స్పీకర్ నిమ్మకుండిపోయారని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఈ దాడులను గమనిస్తున్నారని వైసీపీకి పతనం తప్పదని హెచ్చరించారు.



తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు బాల వీరాంజనేయులు. గోరంట్ల బుచ్చయ్య చౌదరిలపై అసెంబ్లీ లో దాడి చేసిన వైసిపి ఎమ్మెల్యే లపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. జీఓ నం. 1ను రద్దు చేయాలని శాంతియుత నిరసన చేసిన తమ పార్టీ ఎమ్మెల్యే లపై దాడి చేసిన వారికి ప్రజలే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

### వైసీపీ అరాచకాలకు అడ్డుకట్ట వేయాలి



వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో బరితెగించి వీధి రౌడీల్లా వ్యవహరిస్తున్నారని. వారి అరాచకాలకు అడ్డుకట్ట వేయకపోతే ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టే పరిస్థితి లేదని టీడీపీ ఎమ్మెల్యే డోలా బాల వీరాంజయనేయస్వామి అన్నారు. మంగళవారం ఉదయం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సాటి ఎమ్మెల్యేను గౌరవించలేని వైసీపీ ఎమ్మెల్యేలపై స్పీకర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

### చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన ఎంజీఆర్



ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన ముగ్గురు అభ్యర్థుల అభినందన సభలో పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు పాల్గొన్నారు. సోమవారం మంగళగిరిలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ని కలిసి సన్మానించారు. ఎటువంటి వారసత్వ రాజకీయ నేపథ్యం లేని సేవా భావం కలిగిన వ్యక్తులను నిలబెట్టి అఖండ విజయం సాధించినందుకు దోహదపడిన మాజీ ముఖ్యమంత్రి . తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు మరియు ఎమ్మెల్సీలగా గెలుపొందిన సభ్యులను మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

### వైసిపి హయాంలో దళితులకు రక్షణ లేదు: గోరంట్ల



ప్రజాస్వామ్య సాక్షిగా అసెంబ్లీలో దళిత ఎమ్మెల్యేపై వైసిపి ఎమ్మెల్యేల దాడి దుర్మార్గపు చర్య అని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బూచ్చయ్య చౌదరి అన్నారు. ప్రజాస్వామ్యవాదులంతా దీనిని ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఇంత నీచమైన చర్యలు పాల్పడటం ఎందుకని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో దళితులకు రక్షణ లేదని మండిపడ్డారు. దళితులకు ఓటు బ్యాంకుగా వాడుకోనే జగన్ సర్కార్‌కు వచ్చే ఎన్నికల్లో తగిన రీతిగా బుద్ధిచెప్పాలని ఆయన కోరారు. జగన్ హాయంలో అభివృద్ధి అటకెక్కిందని. దానిని ప్రశ్నించే ప్రతిపక్షపార్టీలపై దాడులు. అక్రమ అరెస్టులు. గృహనిర్బంధాలు చేయడం దుర్మార్గపు చర్య అని ఆయన మండిపడ్డారు.

### ఇది రాష్ట్ర చరిత్రలోనే చీకటి రోజు: కిషోర్‌కుమార్‌రెడ్డి



తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలపై అధికార వైసిపి ఎమ్మెల్యేలు దాడి చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకే కళంకమని. ఇది రాష్ట్ర చరిత్రలోనే చీకటి రోజని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి. పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జీ నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. దేవాలయం లాంటి శాసనసభలో దాడులా? ఇటువంటి కార్యక్రమాలు చేయడానికి ప్రజలు ఎన్నుకొని శాసనసభకు పంపింది అని ప్రశ్నించారు. టిడిపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామిపై దాడిని ఖండించారు. భవిష్యత్‌లో వైసిపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# సంపాదకీయం



## అంగన్వాడీ వర్కర్లపై ప్రభుత్వం దమనకాండ

తమ డిమాండ్ల సాధన కోసం చలో విజయవాడ పిలుపునిచ్చిన అంగన్వాడీ వర్కర్లపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపడం దారుణం. అమానుషమని చెప్పాలి. ఈ రాష్ట్రంలో తమ హక్కులను గురించి అడగడమే పాపమైపోయింది. అరెస్టులు, గృహ నిర్బంధాలు చేసి వైసిపి సర్కార్ తన రాక్షసత్వాన్ని నిరూపించుకుంటూ ఉన్నది. ప్రతిపక్షం పట్ల దమనకాండను ప్రదర్శిస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న జగన్ అంగన్వాడీ వర్కర్ల విషయంలోనూ అదే తరహా నియంత మాదిరిగా వ్యవహరించారు. ఎక్కడికక్కడ వారిని అరెస్టు చేశారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో వచ్చిన వారి వచ్చిన వారిని వచ్చినట్టుగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లో కుక్కేసారు. కొన్ని జిల్లాల్లో వారిని రాత్రంతా పోలీస్ స్టేషన్ లోనే ఉంచారు. కనీసం కాలకృత్యాలు తీర్చుకోవడానికి కూడా వెళ్ళనీయకుండా పోలీసులు మరింత క్రూరంగా ప్రవర్తించారు. వారంతా నరకయాతన అనుభవించడమే కాకుండా కొంతమంది అయితే ఆ స్పృహతకు గురైనా పోలీసులు కనికరం కూడా చూపలేదు సరిగదా వాళ్ళని ఆసుపత్రికి సైతం తరలించకపోవడం పోలీస్ వికృత చర్యలకు నిదర్శనంగా చెప్పుకోవాలి. కాకినాడ జిల్లాలో అంగన్వాడీ వర్కర్ల పట్ల పోలీసులు మరింత పాశవికంగా వ్యవహరించారు. 151 సెక్షన్ పేరుతో వందలాది మందిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తీసుకొని వెళ్లారు. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు నిర్బంధించారు. విజయవాడ ధర్నా చౌక్ వద్ద పరిస్థితి యుద్ధ రంగాన్ని తలపించింది. పోలీసులు ఎన్ని విధాలుగా ప్రయత్నించిన అంగన్వాడి వర్కర్లు పోరాట పటిమను ప్రదర్శించడం మెచ్చుకోదగిన విషయం. అంగన్వాడీలకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. ఉద్యోగులు, పెన్షనర్లను ఇబ్బంది పడుతున్న మాదిరిగానే వైసిపి సర్కార్ వారిని కూడా ఇబ్బందులకు గురిచేస్తుంది. జిల్లాల్లో ఆందోళనలోకి చేసిన ఫలితం కనిపించక పోవడంతో వారు చలో విజయవాడకు పిలుపు ఇచ్చి ప్రభుత్వం కళ్లు తెరిపించడానికి వేలాదిగా తరలివచ్చారు. ఎన్నికల ప్రచార సమయంలో జగన్ అన్ని వర్గాలను ఊరించారు. అలాగే అంగన్ అంగన్వాడీ వర్కర్లకు తెలంగాణలో కంటే ఎక్కువ జీతాలు ఇస్తామని హామీ ఇచ్చారు. షరా మామూలే. అధికారంలోకి వచ్చాక విషయమే మర్చిపోయారు. జీతాలు పెంచే మాట అటు ఉంచితే జీతాలు ఇవ్వటమే మానేశారు. నాలుగు నెలలు జీతాలు అందకపోతే కుటుంబ పరిస్థితులు ఎలా ఉంటాయో ప్యాలెస్‌లో కూర్చున్న వాళ్ళకి ఎలా తెలుస్తాయి. అందుకే కడుపు మండి తమ ఆకలికేకలను వినిపించడానికి వారంతా విజయవాడ తరలివచ్చారు. ప్రజా సమస్యలు, నిరసనలు ఆందోళనలు, ప్రతిపక్షాలు అంటేనే వణికిపోతూ టెన్షన్ పడిపోయే వైసీపీ పాలకులు ప్రజాస్వామ్య విధానాలను పూర్తిగా మర్చిపోయారు ఎదురు మాట్లాడితే చాలు అణగతొక్కడం లేదా దాడులు చేయించడం పనిగా పెట్టుకున్నారు. వేతనాల పెంచుతామని ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా తమ హక్కుల కోసం గళమెత్తిన వారిపై పోలీసులు అణచివేత, అరెస్టులకు పాల్పడటం దారుణమని చెప్పాలి. అంగన్వాడి వర్కర్లతో చర్చించి ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించాలి తప్ప ఇటువంటి దమన కాండకు పాల్పడడం గర్హనీయమని చెప్పాలి.

# జగన్ అహంపై బాబు వ్యూహం గెలిచింది !

**- జీరో బడ్జెట్‌కు పట్టం గట్టారు**
**- జగన్ పీడ వదిలించాలి**
**- బాబును సిఎంగా చూడాలి**

రాష్ట్రంలో మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికలు నాయకత్వ పటిమకు అద్దం పట్టాయి. జగన్ పాలనపై ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యావంతులు అయిన పట్టభద్రులు కన్నెర్ర చేశారన్న సత్యం కాదన లేము. ఈ విషయం జగన్ మోహన్ రెడ్డికి ముందే తెలుసు. అయితే సింహం సింగిల్ గా వస్తుందన్న అహం, అధికారం చేతిలో ఉందన్న అతి విశ్వాసంతో ఆయన కళ్ళు మూసుకుపోయాయి. అధికారులు, వాలంటీర్ల సహకారంతో భారీ ఎత్తున బొగస్ ఓట్లు చేర్పించారు. పోలీసులను అడ్డుపెట్టుకుని బోగస్ ఓట్లు, దొంగ ఓట్లు వేసుకుని, రిగ్గింగ్ చేసుకుని గెలవవచ్చన్న ధీమాతో ఉన్నారు. అలాగే డబ్బుతో ఓట్లు కొనాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. 27 వేల ఓట్లు వరకు ఉన్న రెండు ఉపాధ్యాయ నియోజక వర్గాలలో జగన్ అంచనాలు ఫలించాయి. అయితే మూడు లక్షల కంటే ఎక్కువ ఓట్లు ఉన్న పట్టభద్రుల ఎన్నికల్లో ఆయన ఎత్తుగడలు దెబ్బతిన్నాయి. రాజకీయ వ్యూహంలో రాటుదేలిన చంద్రబాబు కార్యకర్తలను అడుగడుగునా హెచ్చరిస్తూ, సూచనలు ఇస్తూ, ప్రేరణ కలిగించి పోరాట పటిమను పెంచారు. రాజకీయాలలో వ్యూహం, ప్రచారం, నిర్మాణం, పోరాటం నాలుగు స్తంభాల వంటివి. చంద్రబాబు ఈ నాలుగు అంశాల పట్ల జాగ్రత్త వహించారు. ఉపాధ్యాయ సంఘాలకు ఎక్కువ పట్టు ఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీల నియోజక వర్గాలలో పోటీ పెట్టకూడదని నిర్ణయించుకున్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని పట్టుదలతో నిరంతర కృషి చేశారు. పట్టభద్రుల ఓట్లు నమోదులో టిడిపి కొంత వెనకబడిన వాస్తవం గుర్తించారు. దీంతో ఎన్నికల సమయంలో వ్యూహం మార్చారు. ప్రాదాన్యత ఓట్లపై దృష్టి పెట్టారు. బలమైన పిడిఎఫ్ తోను, కొంతమేర ఓటు బ్యాంకు ఉన్న బిజెపితో పాటు ప్రతి స్వతంత్ర అభ్యర్థితో అవగాహనకు వచ్చారు. వారి ద్వారా రెండు, మూడు ఇతర ప్రాధాన్యత ఓటును అభ్యర్థించారు. ఈ వ్యూహమే ఎన్నికల్లో గెలవడానికి వరమయ్యింది. తూర్పు రాయలసీమలో డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓట్లలో వైకాపా కంటే 27,216 ఓట్లు అధికంగా వచ్చినప్పటికీ కోటా ఓట్ల కోసం అయితే రెండవ ప్రధాన్యత ఓట్లపై ఆధార పడవలసి వచ్చింది. బిజెపి, పిడిఎఫ్ అభ్యర్దులకు పచ్చిన ఓట్లలో ఎక్కువ శాతం రెండవ ప్రాధాన్యత ఓట్లు టిడిపికి రావడం వల్లనే గెలుపు సాధ్యం అయ్యింది.అలాగే ఉత్తరాంధ్రలో డాక్టర్ వేపాడ చిరంజీవి రావుకు మొదటి ప్రధాన్యత ఓట్లు వైకపా కంటే 27,262 అధికంగా వచ్చి నప్పటికీ రెండవ ప్రాదాన్యత ఓట్లు అధికంగా రావడం వల్లనే గెలుపు సాధ్యం అయ్యింది. ఇక పశ్చిమ రాయల సీమలో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓట్లలో వైకాపా అభ్యర్థి కంటే 1820 ఓట్లు తక్కువగా వచ్చాయి. బిజెపి, పిడిఎఫ్ అభ్యర్ధులకు వచ్చిన ఓట్లలో అత్యధిక శాతం రావడం వల్లనే అయనకు విజయం చేకూరింది. చంద్రబాబు ఈ విషయంలో నాయకులను, కార్యకర్తలను పదే పదే హెచ్చరించడం వల్లనే విజయం సాధ్యమయ్యింది. ఇక అడుగడుగునా వైకాపా ఆగడాలను ఎండ కట్టడంలోను, టిడిపి అభ్యర్థులకు అనుకూలంగా ప్రచారం చేయడంలో మీడియా ముఖ్యంగా సోషియల్ మీడియా విశేష కృషి చేసింది. కార్యకర్తల నిర్మాణం పటిష్టంగా ఉన్నందు వల్ల పోలీసులు అరెస్టులు చేసినా, వాలంటీర్లు జోక్యం చేసుకున్నా ఎదురొడ్డి ఓట్లు వేయించు కోగలిగారు. అడుగడుగునా కార్యకర్తలు పోరాడి అభ్యర్థుల గెలుపుకు దోహద పడ్డారు.

**జీరో బడ్జెట్ కు పట్టం గట్టారు :** మూడు పట్టభద్రుల నియోజక వర్గాలలోని 108 అసెంబ్లీ నియోజక వర్గాలలో ఓటర్లు జీరో బడ్జెట్ రాజకీయాలకు పట్టం గట్టారు. 7.16 మంది ఓటర్లలో మెజారిటీ పట్టభద్రులు డబ్బు తీసుకోకుండా టిడిపి అభ్యర్థులను గెలిపించారు. రెండు ఉపాద్యాయ నియోజక వర్గాలలో వైకాపా అభ్యర్థులు ఓటుకు ఐదు వేల చొప్పున పంచారు. అయినా ఒక రూపాయి డబ్బు పంచని పిడిఎఫ అభ్యర్థులపై స్వల్ప మెజారిటీ సాధించారు. పట్టభద్రుల నియోజకవర్గంలోను వైకాపా అభ్యర్దులు 500 నుంచి 300 వేల వరకు పంచారు. టిడిపి అభ్యర్ధులు ఎక్కడ, ఎవరికి పైసా కూడా ఇవ్వలేదు. మూడు చోట్ల మంచి అభ్యర్థులను పెట్టారు. చక్కగా ప్రచారం చేసి ఓట్లు అభ్యర్థించారు. తొలిసారిగా పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా ముగ్గురు టిడిపి అభ్యర్థులను గెలిపించారు. చంద్రబాబు పదే పదే చెప్పినట్టు ప్రజలకు దగ్గరైతే డబ్బు ఖర్చు పెట్టవలసిన పనిలేదు అన్నది ఈ ఎన్నికల్లో రుజువు అయ్యింది. ఇప్పటి నుంచి ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక పోరాటం చేస్తే, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సునాయాసంగా గెలుస్తామనడానికి ఈ ఎన్నికలు మార్గదర్శనం చేశాయి. అయితే ముంతడు నీళ్లకే మురిసి పోవడం మంచిది కాదు.అతివిశ్వాసం పనికి రాదు. పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎన్నికల్లో గెలిచినంత మాత్రాన సాధారణ ఎన్నికల్లో గెలుస్తామని చెప్పలేము. శాసన మండలి పునరుద్ధరించిన 2009 నుంచి ఇప్పటి వరకు ఉపాద్యాయ, పట్టభద్రుల ఎన్నికల్లో గెలిచిన కమ్యూనిస్టులు ఒక ఎమ్మెల్యే స్థానంలో కూడా గెలవ లేదన్న విషయం విస్మరించరాదు. అయితే ప్రజల్లో బలమున్న టిడిపికి ఈ ఎన్నికలు సెమీ ఫైనల్ లాగా భావించాలి. నిరంతరం నిర్మాణాత్మకంగా పనిచేసి రాష్ట్రానికి జగన్ పీడ వదిలించుకోవడానికి ప్రతి కార్యకర్త రాట్టింపు ఉత్సాహంతో పనిచేయాలి. తిరిగి చంద్రబాబును ముఖ్య మంత్రిగా గెలిపించి అభివృద్ధిని పరుగులు తీయించాలి.



**డాక్టర్ ఎన్ బి సుధాకర్‌రెడ్డి,**
రాష్ట్ర అధికార ప్రతినిధి

# అమరావతిలో రైతుల అభిప్రాయాలు బేఖాతర్

**ఆర్ 5జోన్ ఏర్పాటు చేస్తూ గెజిట్ జారీ**

రాజధాని అమరావతిలో ఆర్ 5 జోన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం గెజిట్ జారీ చేసింది. దీంతో ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టులో సవాలు చేసేం దుకు మరోసారి రాజధాని రైతులు సిద్ధమయ్యారు. ఏపీ రాజధాని అమరావతిలో మరోసారి అలజడి మొదలైంది. రైతుల అభిప్రాయాన్ని పట్టించుకోకుండా రాజధానిలో ఆర్ 5 జోన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. మంగళగిరి మండలం కృష్ణాయ పాలెం, నిడమర్రు, కురగల్లు, తుళ్లూరు మండలంలోని మందడం, ఐనవోలు గ్రామాల పరిధిలో దాదాపు 900 ఎకరాలను ఆర్-5 జోన్ పరిధిలోకి ప్రభుత్వం తీసుకొచ్చింది. ఆర్-5 జోన్ ఏర్పాటుపై 2022 అక్టోబరులోనే ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ప్రభుత్వ నిర్ణయం సరికాదని, జీవోను వ్యతిరేకిస్తూ అప్పట్లో రాజధాని రైతులు కోర్టుకు వెళ్లారు. కనీసం రైతుల అభిప్రాయాలు తీసుకోలేదని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు ఆదేశాలతో అధికారులు రాజధాని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని మూకుమ్మడిగా రాజధాని రైతులు వ్యతిరేకించారు. అయినా, రైతుల అభిప్రాయాన్ని పట్టించుకోకుండా ప్రభుత్వం ఆర్-5 జోన్ ఏర్పాటుపై గెజిట్ విడుదల చేసింది. పేద వర్గాల ఇళ్ల కోసం భూములు కేటాయిస్తున్నట్టు గెజిట్‌లో పేర్కొంది. దీనిపై మరోసారి కోర్టులో సవాలు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



> ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయటం వైసీపీ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. తెలుగుదేశానికి ప్రజల్లో పెరుగుతున్న అదరణ జీర్ణించుకోలేక ఎమ్మెల్యేలపై దాడులు చేస్తూ ప్రజలని భయపెట్టాలని చూస్తోంది.
>
> - కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి

## పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

### పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి



ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వాన వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఈ రోజు పామిడి పట్టణం పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి స్వగృహం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి మాట్లాడుతు జగన్ మోహన్ రెడ్డి మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను ఆదుకోవడంలో తీవ్రంగా విఫలం అయ్యిందని వాపోయారు.. డ్రిప్ ఇరిగేషన్ పథకం కింద రైతుల దగ్గర డీడీలు కట్టించు కుని తిరిగి ఇవ్వడం జరిగిందని,3000 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి పంట నష్టపరిహారం ఇస్తామని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా ఏ రైతుకు ఒక్క రూపాయి ఇవ్వలేదని ధ్వజమెత్తారు... రైతు పక్షపాతిగా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయ లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జింకల రామ కృష్ణ, వడ్డే శివ కుమార్,గౌస్ పీరా,హనుమంతు రెడ్డి,రంగముని తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ పాలన చేస్తున్న జగన్ రెడ్డిని ప్రజలు క్షమించరు...



సాక్షాత్తు దేవాలయం లాంటి అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు పై దౌర్జన్యకాండ సృష్టించిన జగన్ రెడ్డి చేస్తున్న అరాచక పాలనను ప్రజలంతా గమని స్తున్నారని జగన్ రెడ్డిని క్షమించబోరని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు. యువ నేత డాక్టర్ కోడెల శివరాం ధ్వజమెత్తారు. సత్తెనపల్లి రూరల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నవ్యాంధ్ర తొలి శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో యువనేత డాక్టర్ కోడెల శివరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలుగు యువత కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య గ్రామంలో ర్యాలీతో వచ్చిన తమ అభిమాన నాయకుడు యువనేత డాక్టర్ కోడెల శివరాంకు గ్రామంలోని మహిళలు మంగళ హారతులతో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో గ్రామస్తులు పార్టీ నాయకుల సహకారంతో ఏర్పాటుచేసిన తన తండ్రి స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహాన్ని యువనేత డాక్టర్ కోడెల శివరాం ఆవిష్కరించారు.

## సమిష్టిగా కృషి చేయాలి: కుందుల



వచ్చే శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం కోసం కార్యకర్తలందరూ సమిష్టిగా కృషి చేయాలని నిడదవోలు టిడిపి ఇన్‌చార్జ్ కందుల వీర వెంకట సత్యనారాయణ అన్నారు. ఉండ్రాజవరం మండలం వడ్లూరు గ్రామంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులను కార్యకర్తలను కలసి రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం కోసం చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయడం కోసం అందరూ కలిసి సమిష్టిగా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, జగన్ సీఎం అయిన తరువాత పెరిగిన నిరుద్యోగ సమస్య, ఆకాశ్నంటిన నిత్యావసర ధరలు, దోపిడీ, దౌర్జన్యాలు, అక్రమ అరెస్టులు ప్రజల్లోకి తీసుకెళ్లలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నిడదవోలు నియోజక వర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్యేపై దాడి అమానుషం



టీడీపీ శాసనసభ్యులు డోల బాలవీరాంజనేయ స్వామి, బుచ్చయ్య చౌదరిపై మంగళవారం అసెంబ్లీలో స్పీకర్ సాక్షిగా దాడి చేయడం అమానుషమని మాజీ ఎమ్మెల్యే జీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు చిత్తుచిత్తుగా ఓడిపోయారన్నారు.

ఆ సంఘటనను మరిచేందుకు దేవాలయం లాంటి అసెంబ్లీలో చరిత్రలో తొలిసారి టీడీపీ నాయకులపై దుర్మార్గంగా వైసీపీ ఎమ్మెల్యేలు దాడి చేయడం అమానుషమన్నారు. స్పీకర్ తమ్మినేని సీతారాం వైసీపీ ఎమ్మెల్యేలకు అడుగులకు మడుగులు వత్తుతున్నారని విమర్శించారు. దాడి చేసిన వైసీపీ ఎమ్మెల్యేలపై ఏ చర్యలు తీసుకోకుండా టీడీపీ వారిపైనే స్పీకర్ విమర్శించడం దారుణమన్నారు. ఇలాంటి స్పీకర్ గతంలో ఎన్నడులేదని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దాడి చేసిన వైసీపీ ఎమ్మెల్యేలపై స్పీకర్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



భట్టిప్రోలు మండలం తాతావారిపాలెం పంచాయతీ-సురేపల్లి గ్రామానికి చెందిన వాకా వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈరోజు వారిని పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు.

## సవితమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నారా దేవాన్ష్ జన్మదిన వేడుకలు



శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ పట్టణంలోని సవితమ్మ కార్యాలయం నందు మంగళవారం నారా వారి మూడో తరం వారసుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముద్దుల మనవడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుమారుడు నారా దేవాన్ష్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, సీనియర్ టిడిపి నాయకులు మాధవ నాయుడు మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు , గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ మాజీ వైస్ సర్పంచ్ సుబ్రహ్మణ్యం త్రివేంద్ర నాయుడు మారుతి , బాబుల్ రెడ్డి మబ్బాషా మణికంఠ, మల్లికార్జున, రమేష్ , సోము, తదితరులు పాల్గొన్నారు.

## జోష్‌గా టిడిపి బైక్ ర్యాలీ



నారా లోకేష్ యువగళం పాదయాత్ర శ్రీ సత్యసాయి జిల్లా నల్లమడ మండలంలో ప్రవేశించే సందర్భంగా హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి పాలక్క శ్రీనివాసులు కొత్తచెరువు మండలంలో ఎన్టీఆర్ రామారావు విగ్రహం వద్ద మంగళవారం బైకు ర్యాలీని ప్రారంభించారు. యువత పెద్దఎత్తున్న పాల్గొని జైతెలుగుదేశం, జై లోకేశ్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు ,మాజీ ఎంపిటిసి సురేష్ నాయుడు, సప్లయర్స్ రామ్మోహన్ టీచర్, నాగేంద్ర, ప్రసాద్ టీచర్ హరిప్రసాద్ ,విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడు సుబ్బాచారి సుబ్రహ్మణ్యం, నల్లమడ శంకర, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెద్దన్న బండ్ల పల్లి రాజు, వేంకటరమన్నప్ప మరియు టీడీపీ నాయకులు, కార్యాకర్తలు పెద్ద సంఖలో పాల్గొన్నారు.



ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం, కేంద్రం మధ్య విభేదాలు మళ్లీ భగ్గుమంది. ఈ సారి రెండు వర్గాల మధ్య విభేదనలు ఢిల్లీ బడ్జెట్‌కు ప్రతిష్టంభనకు కారణం. 75ఏళ్ల స్వతంత్ర చరిత్రలో ఒక రాష్ట్ర బడ్జెట్‌ను ఆపటం ఇదే మొదటిసారి.

-అరవింద్ కేజ్రీవాల్ , ఆమ్‌ఆద్మీపార్టీ

# మీమాంసలో ఢిల్లీ బడ్జెట్

## కేంద్రం అభ్యంతరాలపై పరస్పర ఆరోపణలు



ఢిల్లీ అసెంబ్లీలో మంగళవారం ప్రవేశపెట్టవలసిన 2023-24 బడ్జెట్ సమర్పణ ప్రస్తుతం మీమాంసలో పడింది. అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం వివిధ పద్దుల కింద కేటాయింపులపై కొన్ని అభ్యంతరాలుండడంతో కేంద్రం బడ్జెట్‌ను హెూల్డ్‌లో ఉంచింది. బడ్జెట్‌ను చివరి నిమిషంలో కేంద్రం నిలిపివేసిందని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సోమవారం పేర్కొన్నారు. దేశ చరిత్రలో తొలిసారిగా ఒక ప్రభుత్వ బడ్జెట్‌ను నిలిపివేసిందని ఆరోపించారు. ఆయన ప్రసంగానికి సంబంధించిన వీడియో క్లిప్‌ను ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ట్వీట్ చేసింది. కేజ్రీవాల్ ప్రభుత్వ బడ్జెట్‌ను హెూం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ) నిలిపివేసిందని, దీనిని మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టడం లేదని ఢిల్లీ ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రి కేంద్రంపై విరుచుకుపడినందున, బడ్జెట్ ప్రతిపాదనలో ప్రకటనల కోసం అధిక కేటాయింపులు, మౌలిక సదుపాయాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు సాపేక్షంగా తక్కువ నిధులు ఉన్నందున మంత్రిత్వ శాఖ ఆప్ ప్రభుత్వం నుంచి వివరణ కోరినట్లు ఎంహెచ్ఏ వర్గాలు తెలిపాయి. కేంద్ర ప్రభుత్వ వాదనను అబద్ధాలుగా ఢిల్లీ ఆర్థిక మంత్రి కైలాష్ గహ్లోత్ కొట్టిపారేశారు. మొత్తం బడ్జెట్ పరిమాణం రూ.78,800 కోట్లు కాగా, ఇందులో 22,000 కోట్లు మౌలిక సదుపాయాలపై ఖర్చు చేయగా, కేవలం రూ.550 కోట్లు ప్రకటనల కోసం కేటాయించినట్లు తెలిపారు. గత ఏడాది బడ్జెట్‌లోనే ప్రకటనలకు కేటాయింపులు జరిగాయని తెలిపారు. ఢిల్లీ ప్రభుత్వ బడ్జెట్‌పై ఎంహెచ్ఏ కొన్ని ఆందోళనలను వ్యక్తం చేసిందని, మార్చి 17న ప్రధాన కార్యదర్శికి పంపిన లేఖ ద్వారా ఆమోదం ఇవ్వడానికి నిరాకరించిందని, రహస్య కారణాల వల్ల ఢిల్లీ ప్రధాన కార్యదర్శి లేఖను మూడు రోజులు దాచిపెట్టారని ఒక ప్రత్యేక ప్రకటనలో గహ్లోత్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు లేఖ గురించి తెలిసిందని. అంటే ఎంహెచ్ఏ అభ్యంతరాల గురించి బడ్జెట్ సమర్పణకు ఒకరోజు ముందు వరకు తనకు తెలియదని, సాయంత్రం ఆరుగంటలకు గానీ అధికారికంగా ఆ ఫైలు తన టేబులుపైకి రాలేదని గహ్లోత ్న చెప్పారు. రాత్రి 9 గంటలకు సిఎం ఆమోదం తర్వాత ఢిల్లీ ఎల్‌జికి ఫైల్‌ను తిరిగి సమర్పించారు. ఢిల్లీ బడ్జెట్‌ను ఆలస్యం చేయడంలో డిల్లీ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శి పాత్రపై దర్యాప్తు చేయాలి" అని ఆయన అన్నారు.

# అమృత్‌పాల్ అనుచరులపై ఎన్ఎస్ఐ

ఖలిస్థాన్ సానుభూతిపరుడు అమృతపాల్ సింగ్‌తో సంబంధం ఉన్న ఐదుగురు వ్యక్తులపై కఠినమైన జాతీయ భద్రతా చట్టాన్ని అమలు చేయడంతో పంజాబ్ పోలీసులు సోమవారం ఐఎస్ఐ కోణాన్ని ఫ్లాగ్ చేశారు. అతని మామ, డ్రైవర్, అతని వారిస్ పంజాబ్ దే గ్రూపుపై రాష్ట్రవ్యాప్త అణిచివేత మధ్య లొంగిపోయారు. అతని మామ, డ్రైవర్ జలంధర్‌లో లొంగిపోయారు. పంజాబ్‌లో మొబైల్ ఇంటర్నెట్ సేవల నిలిపివేతను మంగళవారం మధ్యాహ్నం వరకు పొడిగించింది. పోలీసులు అతని డ్రైవర్‌ను పట్టుకోవడానికి నిమిషాల ముందు అమృతపాల్ తప్పించుకున్నాడని పంజాబ్ పోలీసు అధికార ప్రతినిధి ఐజీ సుఖ్‌చైన్ సింగ్ గిల్ (ఎల్) తెలిపారు. ఖలిస్థాన్ సానుభూతిపరుడి మేనమామ హర్జిత్ సింగ్, డ్రైవర్ హర్‌ప్రీత్ సింగ్ ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత పోలీసుల ఎదుట లొంగిపోయారు.

## ముంబైను ముంచెత్తిన వానలు

ముంబై నగరాన్ని మంగళవారం వానలు ముంచెత్తాయి. సాధారణంగా ముంబైలో మార్చి నెలలో వానలు రావడం చాలా అరుదు. అయితే ఈ వానల వల్ల రవాణా సేవలు ప్రభావితం కాలేదు. లోకల్ రైళ్లు, బస్సుల వంటి రవాణా సేవలపై ఎలాంటి ప్రభావం పడలేదని అధికారులు తెలిపారు. థానే, మీరా-భయందర్, వసాయి-విరార్ వంటి ఉపగ్రహ నగరాల్లో కూడా ఉదయం భారీ వర్షాలు కురిశాయి. భారత వాతావరణ విభాగం అరేబియా సముద్రం నుంచి పడమర గాలి, తేమ చొరబాట్లకు స్పెల్ వెనుక కారణమని పేర్కొంది.

## ఐదేళ్లలో 50వేల మంది సీఏపీఎఫ్‌కు గుడ్‌బై

పార్లమెంటరీ ప్యానెల్‌కు హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ) అందించిన డేటా ప్రకారం గత ఐదేళ్లలో 50,000 మంది సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్) సిబ్బంది ఉద్యోగాలను విడిచిపెట్టారు. అత్యధికంగా 2022లో 11,884 మంది సిబ్బంది సేవలను విడిచిపెట్టారు. 2018-22 మధ్య గడిచిన ఐదేళ్లలో 654 మంది సీఏపిఎఫ్ సిబ్బంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఎంహెచ్ఏ బదులిచ్చింది. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌లో అత్యధిక ఆత్మహత్యల రేటు నమోదైంది. తర్వాత సరిహద్దు భద్రతా దళం, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్ఎస్‌జీ )లో అత్యల్ప ఆత్మహత్య రేటు ఉంది.

## వివక్షకు నిరసనగా 29న మమత ధర్నా



తూర్పు బెంగాల్ పట్ల బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వివక్షాపూరితంగా వ్యవహరిస్తోందని నిరసనగా కోల్‌కతాలో మార్చి 29 నుంచి రెండు రోజుల పాటు నిరాహార దీక్ష చేయనున్నట్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారం తెలిపారు. ఎంజీఎన్‌ఆర్ఈజీఏ ప్రాజెక్ట్, హౌసింగ్, రోడ్ డిపార్ట్‌మెంట్ల ఇతర కార్యక్రమాలకు కేంద్రం నిధులు విడుదల చేయలేదని ఆమె పేర్కొన్నారు. "కేంద్రం నుంచి ఏమీ రాని రాష్ట్రం పశ్చిమ బెంగాల్ తమకు రావాల్సిన నిధులు ఇవ్వలేదని, ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో కూడా రాష్ట్రానికి ఏమీ లేవని ఆమె ఆరోపించారు.

## శాంతికి హాని కలిగిస్తే ఊరుకోం : పంజాబ్ సీఎం

పంజాబ్‌లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడానికి ఎవరినీ అనుమతించ బోమని అమృతపాల్ సింగ్‌పై అణిచివేతపై ముఖ్యమంత్రి భగవంత్ మాన్ స్పష్టంచేశారు. రాడికల్ బోధకుడు అమృతపాల్ సింగ్‌పై పోలీసులు దాడులు జరిపిన కొద్ది రోజుల తర్వాత, రాష్ట్రంలో శాంతి, సామరస్యాలకు విఘాతం కలిగించేలా ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు. అమృతపాల్ సింగ్, అతని సంస్థ 'వారిస్ పంజాబ్ దే సభ్యులపై పోలీసులు శనివారం భారీ అణిచివేత ప్రారంభించారు. అయితే పోలీసులకు చిక్కినట్లే చిక్కి స్లిప్ ఇచ్చి పరారీ అయ్యాడు. పోలీసుల చర్యపై తన మొదటి ప్రతిస్పందనలో తన ప్రభుత్వాన్ని ప్రశంసిస్తూ ప్రజల నుంచి తనకు అనేక కాల్స్ వచ్చాయని మన్ చెప్పాడు.

## 2021 నాటికి 4.27 లక్షల మంది అండర్ ట్రయల్ ఖైదీలు

2021 డిసెంబర్ 31 నాటికి దేశవ్యాప్తంగా 4.27 లక్షల మంది అండర్ ట్రయల్ ఖైదీలు జైళ్లలో ఉన్నారని మంగళవారం లోక్‌సభకు తెలిపారు. 2014 డిసెంబర్ 31న 2,82,879 మంది ఉన్న అండర్ ట్రయల్ ఖైదీల సంఖ్య 2021 డిసెంబర్ 31 నాటికి 4,27,167కి పెరిగిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా తెలిపారు. 2021 డిసెంబర్ 31 నాటికి 90,037 షెడ్యూల్డ్ కులాల అండర్ ట్రయల్ ఖైదీలున్నారని, షెడ్యూల్డ్ తెగలకు చెందిన 42,211 మంది అండర్ ట్రయల్ ఖైదీలు, 1,51,287 మంది ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన వారు ఉన్నారని ఆయన చెప్పారు.

## పీఎం భద్రతాలోపాలనికి కారకులపై చర్యలు



గత ఏడాది జనవరిలో పంజాబ్ లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా భద్రతా ఉల్లంఘనలపై మాజీ డీజీపీ ఎస్ ఛటోపాధ్యాయతో పాటు మరో ఇద్దరు పోలీసు అధికారులపై క్రమశిక్షణ చర్యలు ప్రారంభించాలని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సోమవారం ఆదేశించారు. పదవీ విరమణ చేసిన చటోపాధ్యాయతో పాటు అప్పటి ఫిరోజ్‌పూర్ రేంజ్ పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (డిఐజి) ఇందర్‌బీర్ సింగ్, అప్పటి ఫిరోజ్‌పూర్ సీనియర్ సూపరింటెం డెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్ఎస్‌పి) హర్మన్‌దీప్ సింగ్ హన్స్‌లపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



నేను ఇస్లామాబాద్‌లోని ఫెడరల్ జ్యుడీషియల్ కాంప్లెక్స్ కోర్టుకు వెళ్లాను. అక్కడ నన్ను చంపేందుకు విఫలయత్నం జరిగింది. కోర్టుకు వస్తే అక్కడే హత్య చేస్తారేమో. అందువల్ల విచారణలకు వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతినివ్వాలని కోరుతున్నా. - ఇమ్రాన్ ఖాన్

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైలెంట్‌గా పనిచేసిన చంద్రబాబు విజన్

- యువతకు ఉపాధి కల్పించే ప్రాజెక్టును ముందుగానే చేపట్టి అమలు చేసిన టిడిపి
- ఎంపవర్మెంట్ సెంటర్ పేరుతో దేశ విదేశాల్లో ఉద్యోగాలు
- యువతను ఆకట్టుకున్న వైనం
- బాబు రాకముందే జాబు.. భవిష్యత్తు విజయానికి సంకేతం అంటున్న టిడిపి శ్రేణులు





భారతదేశ రాజకీయ చరిత్రలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు రూటే సపరేట్. ఆయన ఏ పని చేసినా ఎంతో ముందు చూపు మరియు దూరదృష్టితో పాటు భవిష్యత్తు ప్రజా అవసరాలకు ఉపయోగపడే విధంగా ఉంటుంది. ఆ పనులు తనకు వ్యక్తిగతంగా ఇమేజ్ ను పెంచటంతోపాటు పార్టీకి మైలేజ్ ను చేకూర్చిపెట్టే విధంగా ఉంటాయి. ఇప్పుడు లేజిస్లేటివ్ కౌన్సిల్ కు జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లోనూ ఫలితాలు సానుకూలంగా రావటంలో ఆయన మార్కు విజన్ తో పాటు వివిధ రకాల ప్రణాళికలు సైలెంట్ గా పని చేసినట్లు కనిపిస్తోంది. అందులో ఒకదాని గురించి ఇప్పుడు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఇటీవల నారా చంద్రబాబు నాయుడు గారు తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం అయిన ఎన్ఆర్ఐ టిడిపి ఆధ్వర్యంలోని ఎంపవర్మెంట్ సెంటర్ పేరుతో యువతకు శిక్షణ మరియు ఉద్యోగాలు కల్పించే పనికి శ్రీకారం చుట్టారు. తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరియు ఎన్ఆర్ఐ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ వేమూరు రవికుమార్ పర్యవేక్షణలో సుమారుగా ఆరు నెలల క్రితం ప్రారంభమైన ఎంపవర్మెంట్ సెంటర్ వేలాదిమందికి శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించింది. అదే విధంగా వందలాదిమందికి ఉద్యోగాలు కల్పించింది. ముఖ్యంగా గ్రాడ్యుయేషన్ తోనే మధ్యలోనే విద్యను ఆపివేసిన మధ్యతరగతి వర్గాల వారికి స్థానికంగానే అవసరమైన రీతిలో ఉద్యోగాలు కల్పించింది. అదేవిధంగా హోటల్ మేనేజ్మెంట్ విద్యార్థులను అటమెరికాకు పంపింది. సుమారుగా వందమందికి పైగా టీచర్లను మరికొద్ది రోజుల్లో ఉద్యోగాలు ఏర్పాటు చేసి అమెరికాకు పంపనుంది. డిప్లొమా మరియు ఐటిఐ కోర్సులలో ఉత్తీర్ణులైన వారికి ఉచితంగా శిక్షణ ఇచ్చి గల్ఫ్ దేశాల్లో ఉపాధి కల్పించనుంది.. ఇది ఇప్పుడు తుది దశలో అంటే ట్రైనింగ్ అనంతరం అభ్యర్థులు కొద్ది రోజుల్లో ఉద్యోగాలు పొందనున్నారు. అదేవిధంగా ఇంగ్లీషు మరియు హిందీ భాషల్లో కూడా కమ్యూనికేషన్ ట్రైనింగ్ ప్రొఫెషనల్స్ తో ఇప్పిస్తున్నారు. గత ఆరు నెలలుగా ఉచిత శిక్షణ మరియు ఉద్యోగాలు కల్పించే ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు గారి విజన్ తో ప్రారంభమైన ఈ కార్యక్రమాలు అటు చిత్తూరు నుంచి ఇటు శ్రీకాకుళం వరకు యువతను మరియు పట్టభద్రులను ఆకర్షించాయి. దీని ద్వారా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేలాది మంది ఇప్పటికే శిక్షణ పొందారు. దీని ప్రభావంతో ఒకవిధంగా పాజిటివ్ వేవ్ క్రియేట్ కావటం ద్వారా తెలుగుదేశం అభ్యర్థులకు కొంతమేరకు ఉపయోగం కలిగించిందని చెప్పవచ్చు. గతంలో బాబు వేస్తే జాబు వస్తుందనే నినాదం ప్రజల్లో బలమైన ముద్ర వేసి తెలుగుదేశం గెలుపుకు కారణమైంది. ఇప్పుడు ఎంపవర్మెంట్ సెంటర్ ద్వారా జరుగుతున్న ఈ కార్యక్రమాలు గత నినాదం తరహా అనుభవం మరియు ఫలితాల్ని పునరావృతం చేసేందుకు దోహదం చేసేలా ఉన్నాయి. కడప నుంచి ఇక్కడికు వచ్చి బి.కామ్ క్వాలిఫికేషన్ తో ట్యాలీ కోర్సు లో మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో ట్రైనింగ్ పొందిన పి ఎం నాగశేషయ్య మాట్లాడుతూ తాను తెలుగుదేశం అభ్యర్థికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడం జరిగిందని చెప్పారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించటంలో చంద్రబాబు నాయుడు గారు ఎప్పుడూ శ్రద్ధ తీసుకుంటారని కొనియాడారు. ఇటువంటి కార్యక్రమాలు నిరుద్యోగ యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు.

## ఉష్ణోగ్రత నియంత్రణ తక్షణావసరం: ఐరాస ప్యానెల్



వాషింగ్టన్- ప్రపంచ ఉష్ణోగ్రత పెరుగుదలను పారిశ్రామిక పూర్వ స్థాయిల కంటే 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేసే అతి ముఖ్యమైన వాతావరణ లక్ష్యాన్ని ప్రపంచం కోల్పోయే అవకాశం ఉంది. అయితే ఈ దశాబ్దంలో కఠినమైన, అత్యవసర చర్యలు దీనిని నిరోధించగలవని వాతావరణ మార్పులపై ఐక్యరాజ్యసమితి ప్యానెల్ తెలిపింది. సోమవార ఈ నివేదిక విడుదల చేసింది. వాతావరణ మార్పుల సంశ్లేషణ నివేదికపై ఇంటర్ గవర్నమెంటల్ ప్యానెల్‌ను భారతదేశం స్వాగతించింది.
ఇది ఈక్విటీ, వాతావరణ న్యాయం కోసం దేశం పిలుపును ఆమోదిస్తుందని పేర్కొంది. మానవజన్య ఉద్గారాల కారణంగా ప్రపంచ ఉష్ణోగ్రత పెరుగుదలకు గల కారణాలు, పర్యవసానాలపై ఐపీసీసీ 2015 నుంచి రూపొందించిన అన్ని నివేదికల సారాంశమే సింథసిస్ నివేదిక. నివేదికను విడుదల చేస్తూ, ప్రపంచంలోని ప్రముఖ వాతావరణ శాస్త్రవేత్తలు. పారిశ్రామిక పూర్వస్థాయి కంటే 1.5 డిగ్రీల సెల్సియస్‌కు వేడెక్కడం అన్ని రంగాలలో లోతైన, వేగవంతమైన, స్థిరమైన గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

## ఫ్రాన్స్‌లో గట్టెక్కిన ఇమ్మాన్యుయేల్ ప్రభుత్వం



పారిస్- ప్రజల తీవ్ర నిరసనల మధ్య పెన్షన్ సంస్కరణపై సోమవారం ఫ్రాన్స్ పార్లమెంటులో అవిశ్వాస తీర్మానాన్ని అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ప్రభుత్వం తృటిలో తప్పించుకున్న తర్వాత నిరసనకారులు సోమవారం సెంట్రల్ ప్యారిస్‌లో చెత్త కుప్పలకు నిప్పంటించారు. అవిశ్వాస తీర్మానం విఫలమవడం మాక్రాన్‌కు ఊరటనిస్తుంది. అది విజయవంతమై ఉంటే, ప్రభుత్వమే పడిపోయేది. తత్ఫలితంగా పదవీ విరమణ వయస్సును రెండేళ్లు పెంచి 64కి పెంచడానికి ఉద్దేశించిన చట్టం రద్దయ్యేదది. పారిస్‌లోని కొన్ని అత్యంత ప్రతిష్టాత్మక మార్గాల్లో నిరసనకారులు పోలీసులతో కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. అంతకుముందు గత గురువారం, పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి నిరసనకారులపై ఛార్జ్ చేశారు.

## 'చొరబాటు'పై ఇంటెలిజెన్స్ సమాచారాన్ని ధ్రువీకరించని అమెరికా

వాషింగ్టన్ - హిమాలయాల్లో చైనా చొరబాట్లను విజయవంతంగా తిప్పికొట్టేందుకు అమెరికా గత ఏడాది భారత సైన్యానికి కీలకమైన రియల్ టైమ్ ఇంటెలిజెన్స్ అందించిందన్న వార్తా కథనాన్ని ధ్రువీకరించడానికి వైట్‌హౌస్ నిరాకరించింది. దాన్ని ధ్రువీకరించలేనని వైట్ హౌస్‌లోని స్ట్రాటజిక్ కమ్యూనికేషన్స్ కోసం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కోఆర్డినేటర్ జాన్ కిర్బీ సోమవారం విలేకరులతో చెప్పారు. యుఎస్ మిలిటరీతో అపూర్వమైన ఇంటెలిజెన్స్ షేరింగ్ కారణంగా గత ఏడాది చివర్లో ఎత్తైన హిమాలయాలలోని సరిహద్దు భూభాగంలో చైనా సైనిక చొరబాటును భారత్ తిప్పికొట్టగలిగిందని. ఈ చర్య చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీని పట్టుకున్నదని యుఎస్ న్యూస్ ఒక ప్రత్యేక నివేదికలో పేర్కొంది. బీజింగ్, చైనా కమ్యూనిస్ట్ పార్టీ తన సరిహద్దుల వెంబడి భూ కబ్జాలకు సంబంధించిన విధానాన్ని పునఃపరిశీలించవలసిందిగా బలవంతం చేసినట్లు కనిపిస్తోంది.

చైతన్యరథం

బాదం పప్పు, ఆలివ్ ఆయిల్, తేనెను మెత్తటి పేస్ట్‌లా చేసుకోవాలి. ఆ పేస్ట్‌ను ముఖానికి అప్లైచేసి 20 నిమిషాల తర్వాత చల్లటినీటితో శుభ్రం చేసుకుంటే చర్మం కాంతివంతంగా అవుతుంది. మృతకణాలను తొలగిస్తుంది.



https://www.telugudesam.org/

# తబలా మాంత్రికురాలు పండిత అనురాధా పాల్..



అనురాధా పాల్.. పుట్టింది ముంబయి. ఆమెలోని సంగీత జ్ఞానాన్ని అమ్మమ్మ సరోజ్‌బెన్ గుర్తించి శాస్త్రీయ సంగీత శిక్షణలో చేర్పించారు. హిందుస్థానీ, కర్ణాటక సంగీతాలను ఒకేసారి నేర్చుకున్న ఆవిడ గాత్రానికి తోడుగా వాయిస్తున్న తబలాపై మనసు పారేసుకున్నారు. 'ఆడపిల్లలు సితార్, వీణ, వయోలిన్ వంటివి నేర్చుకోవాలి, తబలా అబ్బాయిలకి' అని ఎందరన్నా పట్టుబట్టి నేర్చుకున్నారామె. ప్రముఖ తబలా విద్వాంసుల వద్ద శిక్షణ తీసుకొని 14 ఏళ్లకే సంగీత కచేరీల్లో ప్రముఖులతో వేదిక పంచుకొనే స్థాయికెదిగారు. 'ఉస్తాద్ అల్లారఖా, జాకీర్ హుసేన్ వంటి వారికి శిష్యురాలినవ్వడం అదృష్టం. కళ పట్ల గౌరవం, క్రమశిక్షణ వారి నుంచే నేర్చుకున్నా. గంటల తరబడి సాధనుండేది. శారీరక సామర్థ్యమూ తప్పనిసరే! ఇది మగవారి కళంటూ చాలామంది నిరుత్సాహ పరిచేవారు. సహనంతో, అంకితభావంతో కృషి చేస్తే ఏదైనా సాధించొచ్చన్న అమ్మానాన్నల ప్రోత్సాహమే నడిపించి. ప్రపంచంలోనే తొలి మహిళా తబలా మాస్ట్రోగా నిలిపింది' అనే అనురాధ మ్యూజిక్‌లో ఎంఏ చేశారు. హార్వర్డ్, న్యూ ఇంగ్లండ్ వంటి ఎన్నో విశ్వవిద్యాలయాల్లో శిక్షణిస్తున్నారు. 30 దేశాల్లో అయిదువేల కచేరీలిచ్చిన ఈమె 40 రకాల వాద్యాలను వాయించగలరు. 'అనూరాధ పాల్ కల్చరల్ అకాడమీ' నిర్వహిస్తూ దేశవిదేశాల్లో శిష్యులను సంపాదించుకున్నారు. రాష్ట్రపతి అవార్డు సహా 108కిపైగా పురస్కారాలను అందుకున్నారు. ఈ క్రమంలో లింగ వివక్ష, అవమానాలు, ఎన్నో ఇబ్బందులూ ఎదుర్కొన్నారు.

'నా శక్తికి విలువివ్వండి. మహిళనని మెచ్చుకోలులో వాటా ఇవ్వకండి' అనే ఈమె మహిళా విద్వాంసులతో 'స్త్రీ శక్తి' అనే బ్యాండ్‌ను ఏర్పాటు చేసి 27 ఏళ్లుగా ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శనలిస్తున్నారు. క్లాసికల్‌కు వెస్టర్న్ జతచేస్తూ 'రీచార్జ్', సుఫోరే, తబలా సింగ్ స్టోరీస్ బ్యాండ్‌లనీ ప్రారంభించారు. పలు చలనచిత్రాలు, లఘుచిత్రాలు, మ్యూజిక్ ఆల్బమ్స్‌కు సంగీతాన్ని సమకూర్చారు. '15 ఏళ్లప్పుడు గురువు ఉస్తాద్ జాకీర్ హుసేన్‌తో కలిసి, 16 ఏళ్లకు పండిట్ జస్రాజ్‌జీ భజనలు పాడుతుంటే సహవాద్యంగా, ఉస్తాద్ సుల్తాన్‌ఖాన్‌తో కలిసి వేదిక పంచుకోవడం, పండిట్ రవిశంకర్‌తో జుగల్‌బందీ తీపి జ్ఞాపకాలు' అంటారామె.

ప్రశ్న సమాధానం

## నిమ్మరసంతో పాదాలపై ట్యాన్‌ను వదిలిద్దాం..

పాదాలపై ట్యాన్‌ను నిమ్మరసం వదలగొడుతుంది. దీని కొద్దిగా నిమ్మరసం తీసుకొని దానిలో సరిపడా పంచదారను కలిపి మిశ్రమంగా తయారుచేయాలి. ఇది స్క్రబ్‌లా పనిచేస్తుంది. దీంతో పాదాలను కాసేపు మర్దన చేసుకొంటే సరిపోతుంది. ట్యాన్‌తో పాటు మృతకణాలు సైతం ఈ ప్యాక్ ద్వారా తొలగిపోతాయి. చర్మం కాంతివంతంగానూ తయారవుతుంది. ఈ ప్యాక్‌ని తరచుగా ఉపయోగిస్తూ ఉంటే.. పాదాలపై ట్యాన్ పేరుకోకుండా కూడా జాగ్రత్తపడచ్చు. నిమ్మరసం, పంచదార మిశ్రమమే కాకుండా కొద్దిగా నిమ్మరసాన్ని పాదాలకు రాసి అరగంట సమయం ఆరనిచ్చిన తర్వాత కడిగేసినా ఫలితం ఉంటుంది. అలాగే నిమ్మరసంలో కొద్దిగా తేనెను కలిపి ఆ మిశ్రమాన్ని పాదాలకు రాసుకోవాలి. ఆరిన తర్వాత శుభ్రం చేసుకొంటే పాదాలు అందంగా కనిపిస్తాయి.

## బోలెడన్ని పోషకాలతో పాటు జీర్ణశక్తిని పెంచే క్యారెట్ ఖీర్

హెల్దీ ఫుడ్

క్యారెట్‌తో ఎన్నో ఎన్నో పోషకాలు అందుతాయని అందరికీ తెలుసు. ముఖ్యంగా జీర్ణశక్తిని మరింతగా వృద్ధి చేస్తుందని డాక్టర్లు సలహాలు ఇస్తుంటారు. అయితే రొటీన్‌గా కాకుండా కొంచెం వెరైటీగా క్యారెట్‌తో ఖీర్‌ను చేస్తే అందరూ ఎంతో ఇష్టంగా తినేస్తారు. ఎలా చేయాలో చూద్దాం.

**కావాల్సిన పదార్థాలు**

ఒక కప్పు క్యారెట్ తురుము
1/2 లీటర్ పాలు, 2 టీ స్పూన్స్ నెయ్యి
100 గ్రాములు కోవా, ఒక కప్పు పంచదార, 25 గ్రాములు డ్రైఫ్రూట్స్
1/2 టీ స్పూన్ యాలకుల పొడి

స్టవ్ మీద బాణలి పెట్టి కొద్దిగా నెయ్యివేసి వేయించాలి. నెయ్యి కాగిన తర్వాత డ్రైఫ్రూట్స్ వేసి ఉడికించి, పక్కన పెట్టాలి. అలాగే క్యారెట్ తురుమును కూడా చేయాలి. తర్వాత బాణలిలో కొద్దిగా పాలు పోసి మరిగించుకోవాలి. పాలు మరుగుతుండగానే అందులో కోవా కలుపుతూ వుండాలి. అలా పాలను 10 నిముషాలు ఉడికించిన తర్వాత అందులో వేయించి ఉంచిన క్యారెట్ తురుమును, పందార వేసి మిక్స్ చేస్తూ మరో 10 నిమిషాలు వేయించాలి. ఇలా వేడి చేసిన అనంతరం క్రిందకు దించేముందు ఇదివరకు వేయించిన డ్రైఫ్రూట్స్‌తో గార్నిష్ చేసుకోవాలి. అంతే క్యారెట్ ఖీర్ రెడీ.



హెల్ప్ డెస్క్

## జుట్టు సమస్యలకు చెక్ పెట్టే మసాజ్

కేశ సౌందర్య సమస్యలన్నింటికీ చెక్ పెట్టే అద్భుత సాధనం మసాజ్ అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వారానికోసారి హెయిర్ మసాజ్ చేసుకోవడం వల్ల కుదుళ్లకు దృఢత్వాన్ని చేకూర్చడంతో పాటు జుట్టు ఆరోగ్యాన్ని సైతం పెంపొందించుకోవచ్చని చెబుతున్నారు. జుట్టు నిర్జీవంగా మారడం, పీసీఓఎస్, థైరాయిడ్.. వంటి సమస్యలతో బాధపడే వారితో పాటు ఇతరుల్లోనూ జుట్టు విపరీతంగా రాలిపోవడం, చుండ్రు, అలోపేసియా (కుదుళ్లలో అక్కడక్కడా జుట్టు ప్యాచుల్లా రాలిపోవడం).. తదితర జుట్టు సమస్యలన్నీ కుదుళ్ల నుంచే మొదలవుతాయి. అందుకే ముందుగా దాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ క్రమంలో వారానికోసారి కుదుళ్లను మసాజ్ చేసుకోవడం చాలా ముఖ్యం. అలాగని పార్లర్లు/స్పాలకే వెళ్లక్కర్లేదు. ఇంట్లోనే సులభంగా ఎవరికి వారు మసాజ్ చేసుకోవచ్చు, అయితే ఇందుకోసం ఈ ప్రత్యేకమైన నూనెను తయారుచేసుకోవాల్సి ఉంటుంది.

# చిత్రం

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఇటీవల ఆస్కార్ వేడుకల కోసం వెళ్లిన ఎన్టీఆర్‌కు అక్కడి అభిమానులు ఘన స్వాగతం పలికిన విషయం తెలిసిందే. తాజాగా అమెరికాలోని తారక్ అభిమానులు ఆయనకు వినూత్న రీతిలో థ్యాంక్స్ చెప్పారు. "థ్యాంక్యూ ఎన్టీఆర్. మీ 30వ సినిమా కోసం వేచి చూస్తున్నాం" అని రాసిన బ్యానర్‌ను ఎగరవేసి ఆకాశమంత అభిమానాన్ని చాటుకున్నారు.



NTR 30

23

ఎన్టీఆర్ 30వ చిత్రానికి ముహూర్తం ఖరారైంది. ఈ సినిమా ఈనెల 23న పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభం కానుంది.



## గ్యాంగ్‌స్టర్ వేటలో లేడీ పోలీస్

కాజల్ అగర్వాల్ కథానాయికగా నటించిన చిత్రం 'కోస్టి'. కల్యాణ్ దర్శకత్వం వహించారు. తమిళ, తెలుగు భాషల్లో తెరకెక్కింది. ఉగాది పర్వదినం సందర్భంగా ఈ నెల 22న ప్రేక్షకుల ముందుకురానుంది. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ విడుదల చేస్తున్నది. దర్శకుడు మాట్లాడుతూ 'హారర్ కామెడీ చిత్రమిది. తండ్రీకూతురు మధ్య ఉండే అనుబంధాన్ని ఆవిష్కరిస్తుంది. ఇందులో కాజల్ అగర్వాల్ లేడీ ఇన్‌స్పెక్టర్ ఆరతి పాత్రలో కనిపిస్తుంది. జైలు నుంచి తప్పించుకున్న గ్యాంగ్‌స్టర్ దాస్‌ను పట్టుకుంటానని ఆమె శపథం చేస్తుంది. ఈ క్రమంలో ఏం జరిగిందన్నదే చిత్ర కథాంశం. గ్యాంగ్‌స్టర్ పాత్రలో ప్రముఖ దర్శకుడు కె.ఎస్.రవికుమార్ నటించారు. హారర్ కామెడీతో పాటు ఈ సినిమాలో థ్రిల్లింగ్ అంశాలుంటాయి' అన్నారు. రాధిక శరత్‌కుమార్, యోగిబాబు, మనోబాల తదితరులు ఈ చిత్రంలో నటించారు.



## నేను బతికే ఉన్నా.. వదంతులు నమ్మొద్దు: కోట శ్రీనివాసరావు

తాను మృతిచెందినట్లు సోషల్ మీడియాలో కొందరు ప్రచారం చేస్తున్నారని ప్రముఖ సినీనటుడు కోట శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఆరోగ్యంగానే ఉన్నానని.. ఆ వదంతులను నమ్మొద్దని కోరారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోను విడుదల చేశారు. 'నేను మృతి చెందినట్లు సోషల్ మీడియాలో కొందరు ప్రచారం చేస్తున్నారు. నా ఆరోగ్యం విషమించిందని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నానని వస్తున్న వార్తలన్నీ అసత్యాలే. నేను ఆరోగ్యంగానే ఉన్నా. వాస్తవాలు తెలుసుకోకుండా ఇలా ప్రచరాం చేయడం భావ్యం కాదు. ఈ వార్తలు చూసి నా కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు కలత చెందారు. అంతా ఫోన్లు చేసి పరామర్శించడం చాలా ఇబ్బంది కలిగించింది. వదంతులు నమ్మొద్దు. ఇలా తప్పుడు ప్రచారాలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నా. వారికి ప్రజలు బుద్ధి చెప్పాలని కోట కోరారు.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా 3వ వన్డే మ్యాచ్ మార్చి 22వ తేదీ జరగనుంది.




## ఉమ్రాన్.. ఇంకా వేగం పెంచు : ఇషాంత్ సలహా

"బంతిని ఎక్కడ సంధిస్తున్నాడనే దానిపై ఉమ్రాన్ మాలిక్ ఆందోళన చెందకూడదు. అనుభవం గడిచే కొద్దీ అతడికే అర్థమవుతుంది. ఒకవేళ 150 లేదా 160 కి.మీ వేగంతో వేస్తుంటే.. అలానే కొనసాగించాలి. దానిపైనే దృష్టిపెట్టాలి. పరుగులు ఇచ్చేస్తున్నాననే ఆందోళన దరిచేరకూడదు. బ్యాటర్లు భయంతో కళ్లు మూసుకోకపోతే అంత వేగంగా బౌలింగ్ చేయడం వల్ల ప్రయోజనం ఏముంటుంది? అందుకే, అతడిని సరైన దారిలో ఉంచి ఆత్మవిశ్వాసం నింపాలి. బ్యాటర్లు నీ బంతిని చూడటానికి కూడా భయపడేలా ఇంకా వేగంగా సంధించాలని చెప్పాలి" అని ఇషాంత్ శర్మ తెలిపాడు.

### నేటి మ్యాచ్‌లు

ఇండియా x ఆస్ట్రేలియా
(మ.1.30 నుంచి)

## ఆఖరి మ్యాచ్‌లో భారత్ గెలవాల్సిందే.. లేదంటే..!



భారత్ -ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే రెండు జట్లు ఒక్కో మ్యాచ్ గెలిచాయి. దీంతో నిర్ణయాత్మక మూడో వన్డేపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచే జట్టు సిరీస్‌ను సొంతం చేసుకుంటుంది. విశాఖ వన్డేలో చిత్తుగా ఓడిన భారత్.. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానాన్ని నెలబెట్టుకోవాలంటే మూడో వన్డేలో కచ్చితంగా గెలవాలి. లేకపోతే సిరీస్‌తో పాటు వన్డే ర్యాంకింగ్స్‌లో ఫస్ట్ ప్లేస్‌ను కోల్పోవాల్సి ఉంటుంది. దీంతో మూడో వన్డే ఇరు జట్లకు తప్పనిసరిగా గెలవాల్సిన పరిస్థితి నెలకొంది. రెండో వన్డేలో ఘోర ఓటమిని మూటగట్టుకున్న భారత్ ఆత్మరక్షణలో పడగా, ఆసీస్ ఆత్మవిశ్వాసంతో మూడో వన్డేలో బరిలోకి దిగనుంది. రెండు జట్లకు మూడో వన్డే కీలకం కానుంది. ఐసీసీ వన్డే జట్టు ర్యాంకింగ్స్‌లో భారత్ నంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకోవాలంటే ఈ మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాలి. ఒకవేళ ఆసీస్ గెలిస్తే 2-1 తేడాతో వన్డే సిరీస్ సొంతం చేసుకోవడంతో పాటు వన్డే జట్టు ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం 112 పాయింట్ల నుంచి 113 పాయింట్లకు ఎగబాకుతుంది. అదే సమయంలో భారత్ వన్డే ర్యాకింగ్ 114 పాయింట్ల నుంచి 113 పాయింట్లకు పడిపోతుంది. అయితే భారత్ ఇప్పటికే 2022-23 లో 46 మ్యాచ్‌లు ఆడగా, ఆసీస్ 34 మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. దీంతో మూడో వన్డేలో ఆసీస్ గెలిస్తే వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానానికి చేరుకుంటుంది.ఒకవేళ భారత్ గెలిస్తే 115 పాయింట్లకు చేరి అగ్రస్థానంలో కొనసాగుతుంది. చివరి వన్డేలో గెలిచి మళ్లీ వన్డేల్లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకోవాలని ఆసీస్ ఉవ్విళ్లూరుతుండగా, భారత్ తమ ఆధిక్యాన్ని నిలబెట్టుకోవాలని భావిస్తోంది.

# జోరుగా ఇంటింటికి తెలుగుదేశం



## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

అకాల వర్షం వలన నష్టపోయిన పంటలు మధిర నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గారి నేతృత్వంలో టిడిపి బృందం పరిశీలించింది. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో ఈ మధ్య కురిసిన గాలివాన వడగల్లు వాన వలన మొక్కజొన్న మొక్కజొన్న చేను పెసర మామిడి తోటల పరిశీలించడం జరిగింది. రైతులు భారీగా నష్టపోయారు. వారిని ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారంగా ఇచ్చి రైతులను ఆదుకోవాలని డాక్టర్ రామనాథం కోరారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పంట బీమా పథకాన్ని అమలు చేసి ఉంటే రైతులకి ఇంత నష్టం ఉండేది కాదు అని అన్నారు. పంట బీమా పథకం అమలు చేయనందున రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి నష్టపోయిన రైతుల్ని ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. అలాగే ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమలో మల్లాది హనుమంతురావు, మధిర చింత కాని మండల అధ్యక్షులు తజుద్దీన్, బోనకల్ మండల అధ్యక్షులు రావూట్ల సత్యనారాయణ, తెలుకుంట్ల శ్రీనివాసరావు, కారణం తిరుమల రావు, గ్రామ అధ్యక్షులు తల్లూరి శేషయ్య, మండేపూడి రామకృష్ణ, మల్లాది సుధాకర్, తాళ్ళూరి శేఖర్ రావు, తాత నరేష్, శ్రీను, వీరబాబు,రామారావు, నారాయణ, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు పరామర్శ

శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం పోరడాల గ్రామంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి గ్రామం లో రైతులను పరామర్శించిన శింగనమల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బండారు శ్రావణి శ్రీ. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మెదక్ పట్టణంలో

**పంచాంగ శ్రవణం**

వేదిక: ఎన్టీఆర్ భవన్, హైదరాబాద్.
తేది: 22-3-2023
సమయం: ఉదయం 10:30 గంటలకు
పంచాంగ కర్త: డాక్టర్ నాయకంటి మల్లికార్జునశర్మ
ముఖ్య అతిథి: కాసాని జ్ఞానేశ్వర్, టిటిడిపి అధ్యక్షుడు



దుబ్బాక నియోజకవర్గం మిరిదొడ్డి మండలంలో



అమనగల్ మునిసిపాలిటీలో



కరీంనగర్ నియోజకవర్గం శంకరపట్నం మండలంలో



కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో



కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలో



నల్లగొండ పట్టణంలో



జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో




ఉప్పల్ నియోజకవర్గం రామంతపూర్ డివిజన్‌లో



కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బీ డివిజన్‌లో



మధిర నియోజకవర్గం చింతకాని నియోజకవర్గం పాతర్లపాడు గ్రామంలో..